TARAJYOTHI TELUGU DAILY
తారాజ్యోతి
తెలుగుదిన పత్రిక
చీఫ్ ఎడిటర్ : డాక్టర్ జె.బి.ఎల్
గురువారం, సెప్టెంబర్ 17, 2026 | సంపుటి - 20 | సంచిక 347 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

పెరిగిన ఉల్లి ధరలు

హైదరాబాద్ : ఒక్క సారిగా పంట దిగుబడి తగ్గి ధరలు పెరిగి వినియోగ దారుని కంటికి ధర మంట తాకినా , దిగుబడులు పెరిగి వాటి ధర ఒక్క సారిగా నేలకు దిగివచ్చి కనీస మద్దతు ధర లభించక రైతుకు కన్నీరు పెట్టించినా ఆ ఘనత కేవలం ఉల్లికి మాత్రమే దక్కు తుంద నడంలో ఎటువంటి సందేహం లేదు. గత నెల రోజులుగా ఉల్లి ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయి.గతంలో కిలో ఉల్లి రూ.10 నుంచి 15 వరకు పలికిని ఉల్లి నేడు రైతు బజార్లు,

'సంజీవని'తో నిరంతర వైద్యం

ఎన్‌సీడీ ద్వారా వ్యాధుల గుర్తింపు..

మందుల భద్రత, సురక్షిత వైద్య విధానాలకు ప్రాధాన్యం
సెప్టెంబరు 17న ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం
- మంత్రి సత్యకుమార్ వెల్లడి

అమరావతి : రోగికి వైద్యం అందించడం ఎంత ముఖ్యమో.. ఆ వైద్యం వల్ల ఎలాంటి హాని కలగకుండా చూడటం కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వ్యాధిని ముందుగానే గుర్తిం చడం, సకాలంలో చికిత్స అందించడం, మందులను సురక్షితంగా వినియోగించడం, చికిత్స అనంతరం రోగి ఆరోగ్యాన్ని పర్యవేక్షిం చడం ద్వారా రోగి భద్రతను బలోపేతం చేయా లన్నారు. ఎన్‌సీడీ 4.0లో ఇప్పటికే 2.83 కోట్ల మందికి పైగా పరీక్షలు నిర్వహించగా..

తరువాయి 2లో

ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి
నమూనాగా తిరుమల

భక్తుల అనుభూతిని పెంచేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్

- రూ.104 కోట్లతో ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం ప్రారంభం
- భక్తుల సౌకర్యార్థం 32 ఈవీ బస్సులు అందించిన రిలయన్స్, భారత్ బయోటెక్ తిరుమల వచ్చే భక్తులకు ఎల్ఐసీ ఆధ్వర్యంలో రూ.2 లక్షల బీమా
- రాష్ట్రంలో 5 వేల శ్రీవారి ఆలయాల నిర్మాణం లక్ష్యం సీఎం చంద్రబాబు

తిరుమల : తిరుమలను పవిత్రమైన దివ్యక్షేత్రంగా, ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా అభి వృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తు న్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. తిరుమలలో భక్తులకు మెరుగైన అనుభూతిని అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఆధ్యాత్మికత, సేవాభావం, ఆధునిక సాంకేతికతను సమన్వయం చేస్తామని చెప్పారు. తిరుమల కొండల్లో 89.5 శాతం గ్రీన్ కవర్ ఉందని, దీన్ని మరింత పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద ఏర్పాటు చేసిన పిలిగ్రిమ్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం, రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ సంస్థలు అందించిన 32 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన పిలిగ్రిమ్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో శ్రీవారికి నిర్వహించే నిత్య కైంకర్యాలు, పూజా కార్యక్రమాలు, తిరుమలలోని వివిధ ప్రాంతాలను త్రీడీ సాంకేతికత ద్వారా భక్తులు వీక్షించే అవకాశం కల్పించారు.

తరువాయి 2లో

చంద్రబాబు హయాంలో
రెడ్ బుక్ పాలన

- "రెడ్ బుక్ పాలన" అంతర్జాతీయ స్థాయికి చేరింది
- ప్రజాస్వామ్యానికి నిజమైన ముప్పు మారింది
- రాజకీయ కక్షసాధింపు కోసం ప్రభుత్వం మోసం?
- రాష్ట్రం, దేశం యొక్క ప్రతిష్టను దిగజార్చేలా ఉంది
- ఎక్స్ వేదికగా మాజీ సీఎం వైఎస్ జగన్ ట్వీట్

అమరావతి : ఏపీలో ఈ మధ్య సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వైఎస్సార్సీపీ నేతల పోస్టుల్ని పోలీసులు ఆయా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌కు మెయిల్స్ పెట్టి బ్లాక్ చేయిస్తున్నారు. ఇదే క్రమంలో తాజాగా వైసీపీ అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ పెట్టిన ఓ పోస్టును కూడా ఇలాగే పోలీసులు ఎక్స్‌కు మెయిల్ పెట్టి బ్లాక్ చేయించారు. ఇంత వరకూ బాగానే ఉన్నా.. ఈ మెయిల్ లో వారు తమను తాము అమెరికా ఫెడరల్ దర్యాప్తు సంస్థగా అభివర్ణించుకున్నారు. దీనిపై వైసీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

2లో

ధరణితో దందాలకు
తెరలేపారు

22ఏ భూములకు త్వరలో పరిష్కారం
యూఎల్‌సీ భూములపై త్వరలో కొత్త విధానం

- 22ఏ సమస్యల్లో 12 అంశాలను గుర్తించాం
- పెండింగ్ రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తాం
- పొరపాటున 22ఏలో చేరిన భూములు తొలగిస్తాం
- క్రమబద్ధీకరించిన, వేలం భూములకు విముక్తి
- ధరణి పేరిట గత ప్రభుత్వంలో దోపిడీ జరిగింది
- రూ.లక్షల కోట్ల ఆస్తి కొందరి చేతుల్లోకి మారింది
- బీఆర్ఎస్ భూములను ఇష్టారాజ్యంగా బదిలీ
- కేసీఆర్ ఫాంహౌస్ భూములపై విచారణ చేస్తాం
- ఫామ్‌హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి
- ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచుతాం
- ఫాంహౌస్ భూములపై 30 రోజుల్లో నివేదిక
- శాసనసభలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్ : 22ఏ భూముల సమస్యల పరిష్కా రంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకో నుంది. 22ఏ సమస్యల్లో 12 రకాల అంశాలను గుర్తించా మని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తెలిపారు. యూఎల్‌సీ భూముల విషయ ంలో త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని చెప్పారు. అధీకృత లేఅవుట్లలో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేష న్లను వారంలో పరిష్కరి స్తామని సీఎం ప్రకటించారు. హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతులు ఉన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్లు కూడా చేస్తా మన్నారు. ఇకపై 22ఏ జాబితాలో భూమిని చేర్చడం, తొలగించడం కోసం స్పష్టమైన నిబంధనలు తీసుకొ స్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. పొరపాటున వ్యక్తిగత భూములు 22ఏ జాబితాలో చేరితే కలెక్టర్లు, ఆర్డీవోలు వాటిని తొలగి ంచేలా చర్యలు తీసుకుంటామ న్నారు. ప్రభుత్వం క్రమబద్ధీక రించిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు.

2లో

ఓటుకు నోటు కేసులో
దర్యాప్తు వేగవంతం

రేవంత్ రెడ్డి, సండ్ర పిటిషన్లపై సుప్రీంలో విచారణ



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు' కేసుపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం (జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనా) విచారణ జరిపింది. తమపై నమోదైన అవినీతి

తరువాయి 2లో

యూపీఐ లావాదేవీలు
కస్టమర్లకు ఉచితమే..

కొత్త ఎండీఆర్ విధానంపై ఫోన్‌పే సీఈఓ క్లారిటీ

న్యూఢిల్లీ : యూపీఐ వినియోగదారులకు ఎలాంటి ఛార్జీలు ఉండవని ఫోన్‌పే సీఈఓ సమీర్ నిగమ్ స్పష్టం చేశారు. యూపీఐ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను ఆర్థికంగా నిలకడగా కొనసాగించేందుకు కొత్త మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధానం అవసరమని చెప్పారు. ఈ విధానం వల్ల కస్టమర్లపై అదనపు భారం పడదన్నారు. ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సమీర్ నిగమ్ ఈ వివరాలు వెల్లడించారు. వ్యక్తి నుంచి వ్యక్తికి చేసే చెల్లింపులతో పాటు

తరువాయి 2లో

పీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితి 25,000

కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం
51 లక్షల మంది లబ్ది పొందే చాన్స్

న్యూఢిల్లీ : దేశంలో పనిచేస్తున్న కోట్లాది మంది వేతన జీవులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన వార్త అందించింది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ పరిధిలోకి వచ్చే సేవకుల వేతన పరిమితిని భారీగా పెంచుతూ కేంద్ర కేబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు నెలకు రూ. 15,000 ఉన్న ఈ పీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితిని ఏకంగా రూ. 25,000కు పెంచుతూ కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన బిల్లుకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ సంచలన నిర్ణయాన్ని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియా

2లో

ఒక్క గజం భూమి
ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి అసత్య ఆరోపణలు
తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత విమర్శ

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన భూ ఆరోపణలపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తీవ్రంగా స్పందించారు. తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల కంటే ఒక్క గజం భూమి అదనంగా ఉన్నట్లు నిరూపించినా, ఆ భూమిని ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె సవాల్ విసిరారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేశారని

2లో

జీరం ఘాటీ
నరమేధం కేసులో మరణశిక్ష

10 మంది మావోయిస్టులకు శిక్ష విధిస్తూ చారిత్రక తీర్పు

బస్తర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా జీరం ఘాటీ వద్ద 2013లో కాంగ్రెస్ 'పరివర్తన్ యాత్ర' కాన్వాయ్‌పై దాడి చేసిన మావోయిస్టులు 29 మందిని అతి దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. తాజాగా, ఈ దాడి కేసులో జగదల్‌పూర్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానం కీలకమైన తీర్పును వెలువరించింది. ఈ కేసులో దోషులుగా తేలిన మొత్తం 10 మంది మావోయిస్టులకు మరణశిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

2లో

ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా తిరుమల

6 డీవీఆర్ వర్చువల్ రియాలిటీ ద్వారా తిరుమల దర్శన అనుభూతిని ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. గతంలో ఉన్న ఎస్వీ మ్యూజియాన్ని ఆధునీకరించి పునః ప్రారంభించారు. శ్రీవారి వైభవం, తిరుమల చరిత్ర, పురాణ గాథలు, శ్రీవారి పరిణయం తదితర అంశాలను భక్తులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రదర్శించేలా టీటీడీ ఈ మ్యూజియాన్ని సిద్ధం చేసింది. టీసీఎస్ ట్రస్ట్ రూ.104 కోట్లతో మ్యూజియాన్ని అభివృద్ధి చేసింది. శ్రీకృష్ణదేవరాయలు సహా వివిధ రాజులు శ్రీవారికి సమర్పించిన ఆభరణాల నమూనాలు, వివిధ కాలాలకు చెందిన చారిత్రక వస్తువులు, స్వామివారికి అలంకరించే కిరీటాలు, ఆభరణాల త్రీడీ నమూనాలను మ్యూజియంలో ఏర్పాటు చేశారు. పానోరమిక్ స్క్రీన్‌పై ఏఐ వీడియో ద్వారా శ్రీవారి పరిణయ విశేషాలను ముఖ్యమంత్రి తిలకించారు. శ్రీవారి సేవకోసం, స్వామి వారిని కీర్తించేందుకు ఆనాటి సంగీత కారులు వినియోగించిన వాయిద్య పరికరాలను కూడా మ్యూజియంలో సీఎం ఆసక్తిగా పరిశీలించారు. తిరుమలలో భక్తుల కోసం 32 ఎలక్ట్రిక్ బస్సులు తిరుమలలో భక్తుల రాకపోకలకు వీలుగా రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ సంస్థలు అందించిన 32 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. రిలయన్స్ ఈ-మోబిలిటీ సీఈఓ నితిన్ సేత్, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్రా ఎల్లా, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సహా టీటీడీ సభ్యులతో కలిసి నారాయణ గిరి సర్కిల్ నుంచి ఎస్వీ మ్యూజియం వరకూ ఎలక్ట్రిక్ బస్సులో సీఎం ప్రయాణించారు. తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికీ బీమా సదుపాయం కల్పించాలని టీటీడీ నిర్ణయించిందని సీఎం తెలిపారు. ఎల్ఐసీతో కలిసి ఆధార్ ఆధారిత ఆన్‌లైన్ బీమా అమలు చేయనున్నట్లు చెప్పారు. దురదృష్టవశాత్తూ తిరుమలలో భక్తుడు మరణిస్తే రూ.2 లక్షల ఆర్థిక సాయం అందేలా ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 5 వేల దేవాలయాలను శ్రీవాణి ట్రస్టు ద్వారా నిర్మాణం చేపడతామన్నారు. మారిషస్, న్యూజిలాండ్ వంటి దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలు నిర్మించాలని కోరుతున్నారని, దీనిపై ఆలోచన చేస్తున్నామని తెలిపారు. శ్రీవారి సేవకులను విద్య, వైద్య రంగాల్లోనూ వినియోగించుకునేలా కార్యాచరణ చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆరు అంశాల్లో తిరుమల తిరుపతి దేవస్థాన కార్యకలాపాలను పునర్వవస్థీకరిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

చంద్రబాబు హయాంలో రెడ్ బుక్ పాలన

ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ మాజీ సీఎం వైఎస్ జగన్ ఇవాళ ఎక్స్ లో ట్వీట్ చేశారు. చంద్రబాబు హయాంలో "రెడ్ బుక్ పాలన" అంతర్జాతీయ స్థాయికి చేరిందని, ఇప్పుడు ఏకంగా ఆంధ్రప్రదేశ్ పోలీసులే ఎఫ్బీఐగా అవతారం ఎత్తారని, ఇది నకిలీ గుర్తింపు మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికి నిజమైన ముప్పు కూడా అని జగన్ విమర్శించారు. చంద్రబాబు గారూ, ఇది నిజమైన పోలీసింగ్ విధానమా లేక రాజకీయ కక్షసాధింపు కోసం ప్రభుత్వం చేస్తున్న మోసమా? అని ప్రశ్నించారు. ఎక్స్ వేదికగా ఉన్న పోస్టులను తొలగించాలని కోరేటప్పుడు, మీ పోలీసు యంత్రాంగం తమను తాము అమెరికాకు చెందిన 'ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్' గా చెప్పుకోవడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఇది మన రాష్ట్రం, దేశం యొక్క ప్రతిష్టను దిగజార్చేలా ఉందన్నారు. పోస్టులను తొలగించాలన్న అభ్యర్థన ఖీఎఫ్బీఐ నుండి కాకుండా, అధికారిక ఆంధ్రప్రదేశ్ పోలీసు ఈమెయిల్ అడ్రస్ నుండే వచ్చిందని ఎక్స్ ధృవీకరించిందని పేర్కొన్నారు. అయినా ఆ అధికారి పంపిన సంస్థ పేరుగా ఎఫ్బీఐని పేర్కొన్నారన్నారు. ఈ తొలగింపు అభ్యర్థనను ఎవరు ఆదేశించారు? ఎఫ్బీఐ గుర్తింపును ఎందుకు దుర్వినియోగం చేశారు? మీ ప్రభుత్వంపై ప్రశ్నలు సంధిస్తున్న గొంతులను అణచివేయడానికి ఎక్స్ సంస్థను తప్పుదోవ పట్టించడానికి ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నమా? అని ప్రశ్నించారు. నెరవేరని 'సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' హామీలు, డీఎస్సీ స్కాం, అమరావతి దోపిడీ, రాష్ట్ర అప్పులు, పాలనా వైఫల్యాలు , వేధింపులు వంటి అంశాలే ఇందుకు కారణమన్నారు. పోలీసు యూనిఫాం అనేది చట్టాన్ని రక్షించడానికి ఉద్దేశించినదని, మీ రాజకీయ సెన్సార్‌షిప్‌ను అమలు చేయడానికి కాదని జగన్ గుర్తుచేశారు. రాజకీయ కారణాలతో పోస్టులను తొలగించే చర్యలో విదేశీ దర్యాప్తు సంస్థ పేరును లాగడం ఆంధ్రప్రదేశ్ పరువు తీయడమే కాకుండా, పోలీసు వ్యవస్థ విశ్వసనీయతను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. విమర్శకుల గొంతు నొక్కడానికి వెచ్చిస్తున్న శక్తిని, 'సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' హామీలను నెరవేర్చడానికి ఉపయోగించాలన్నారు. కరువు పరిస్థితుల్లో రైతులకు అండగా నిలవడం, నిజమైన ఉద్యోగాలను కల్పించడం, అభివృద్ధిని వేగవంతం చేయడం, ప్రజలకు నిజంగా అవసరమైన సమస్యలను పరిష్కరించడం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. సోషల్ మీడియా కాలంలో, కట్టుకథలు లేదా తప్పుడు ప్రచారాల వెనుక దాక్కోవడం అసాధ్యమన్నారు. ఈ ప్రభుత్వం తన పనితీరుపై నమ్మకంతో ఉంటే, విమర్శలకు సెన్సార్‌షిప్, వేధింపులతో కాకుండా, సమర్థవంతమైన పనితీరు , పారదర్శకతతో సమాధానం ఇవ్వాలని జగన్ సూచించారు.

ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే

ఆయన మాటలపై తమకు విశ్వాసం లేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం తనపైనే కాకుండా, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన 'గుంటనక్క'తో పాటు కేసీఆర్ ఫాంహౌస్‌లోని సీఎం గూఢచారి, నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులందరి భూములపై సమగ్ర విచారణ జరిపించాలని కవిత డిమాండ్ చేశారు. 'గుంపు మేస్త్రీ – గుంటనక్క' ముమ్మాటికీ కలిసే ఉన్నారని ఈ సందర్భంగా కవిత వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కానీ, ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన దానికంటే గజం భూమి అదనంగా ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు, కవిత సవాల్‌తో రాష్ట్ర రాజకీయాల్లో భూముల వివాదం మరింత వేడెక్కింది.

యూపీఐ లావాదేవీలు కస్టమర్లకు ఉచితమే..

వ్యక్తి నుంచి వ్యాపారికి చేసే చెల్లింపులు కూడా వినియోగదారులకు ఉచితంగానే ఉంటాయని చెప్పారు. ఎండీఆర్ చెల్లించే వ్యాపారులు ఆ మొత్తాన్ని కస్టమర్లపై వేయడానికి అనుమతి ఉండదన్నారు. వార్షిక టర్నోవర్ రూ.లక్ష కంటే తక్కువగా ఉన్న చిన్న వ్యాపారులు ఎండీఆర్ పరిధిలోకి రారని నిగమ్ తెలిపారు. పెద్ద దుకాణాల్లో జరిగే లావాదేవీల్లో 96 శాతం రూ.2 వేల కంటే తక్కువ మొత్తానివేనని చెప్పారు. వీటిపై ఎలాంటి ఛార్జీ ఉండదన్నారు. రూ.2 వేలకుపైగా జరిగే లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్‌ను వ్యాపారులే చెల్లిస్తారని వివరించారు. ఈ ఎండీఆర్ ద్వారా వచ్చే ఆదాయాన్ని యూపీఐ వ్యవస్థలో పెట్టుబడులకు ఉపయోగించవచ్చని నిగమ్ తెలిపారు. యూపీఐ మౌలిక సదుపాయాలను కొనసాగించేందుకే పరిశ్రమకు ఏటా కనీసం రూ.10 వేల కోట్ల నుంచి రూ.12 వేల కోట్ల వరకు ఖర్చవుతోందన్నారు. కేవైసీ, సైబర్ భద్రత, మోసాల నివారణ, చార్జ్‌బ్యాక్‌లు, మూలధన వ్యయం వంటి వాటికీ భారీగా ఖర్చవుతుందని చెప్పారు. యూపీఐ కొత్త ఆదాయ విధానం వల్ల ఫిన్‌టెక్ సంస్థలు మార్కెటింగ్, ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధిపై మరింత పెట్టుబడి పెట్టే అవకాశం ఉంటుందని నిగమ్ పేర్కొన్నారు. 2020 నాటికి యూపీఐ వినియోగదారులు దాదాపు 20 కోట్ల మంది ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 50-55 కోట్లకు చేరిందని తెలిపారు.

ధరణితో దందాలకు తెరలేపారు

జీవో 166, జీవో 59, జీవో 58 కింద క్రమబద్ధీకరించిన భూములకు కూడా ఇది వర్తిస్తుందన్నారు. వేలంలో కొనుగోలు చేసిన భూములు, బ్యాంకుల్లో తనఖా పెట్టి వేలం వేసిన భూములను కూడా 22ఏ జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు. ధరణి వ్యవస్థపై గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సీఎం విమర్శించారు. నీటి ప్రాజెక్టుల తర్వాత కేసీఆర్ దృష్టి భూములపై పడిందని ఆరోపించారు. భూదోపిడీ ఆలోచనల నుంచే ధరణి పుట్టిందన్నారు. కేసీఆర్, సోమేశ్‌కుమార్ కలిసి ధరణిని రూపొందించారని చెప్పారు. ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టిందన్న ఆరోపణలపైనా రేవంత్ స్పందించారు. అసలు వివాదం 3.73 లక్షల ఎకరాల ప్రైవేట్ పట్టా భూముల గురించేనన్నారు. వాటిని చూపించి కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారంటూ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 2025లో నిషేధిత భూముల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచామని సీఎం తెలిపారు. ప్రాజెక్టుల్లో అవినీతి తర్వాత కేసీఆర్ కన్ను భూములపై పడిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. భూ దోపిడీ గురించి చేసిన ఆలోచనల నుంచే ధరణి అనే పురుగు పుట్టిందని, అదే భూతమై సమాజాన్ని పట్టి పీడిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. కోట్ల ఎకరాల భూములకు సంబంధించిన డేటా మాఫియా చేతిలో బీఆర్ఎస్ నాయకులు పెట్టారని ఆరోపించారు. శాసనసభ సమావేశాల సందర్భంగా ధరణిపై జరిగిన చర్చలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్, సోమేశ్ కుమార్ తమ మెదడు రంగరించి ధరణి తయారు చేశామని గొప్పలు చెప్పారని, ఆయన చెప్పింది పచ్చి అబద్ధమని సీఎం మండిపడ్డారు. ధరణి పోర్టల్ ద్వారా బీఆర్ఎస్ నేతలు భూములను ఇష్టానుసారం బదిలీ చేసుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తప్పు చేసిన వారు సభకు రాకుండా తప్పించుకుందామనే చూస్తారని సీఎం ఎద్దేవా చేశారు. పట్టుకుని రమ్మని ఆదేశాలిస్తే తప్ప కేసీఆర్ సభకు వచ్చేటట్టు లేరని అన్నారు. రెవెన్యూ సమాచారం కేంద్ర సంస్థ ఎన్ఐసీకి ఇవ్వకుండా ప్రైవేటుకు ఎందుకు ఇచ్చారు? అని ఆయన ప్రశ్నించారు. రూ. 110 కోట్ల విలువైన కాంట్రాక్టు రూ.1400 కోట్ల వాల్యూకు ఎలా వచ్చిందన్న సీఎం, దీనిపై విచారణ చేయాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు. 1982లో వచ్చిన భూకబ్జా నిరోధక చట్టాన్ని తెలంగాణ ఏర్పాటు కాగానే కేసీఆర్ రద్దు చేశారని గుర్తుచేశారు. ఆ చట్టాన్ని ఎందుకు రద్దు చేశారో కేసీఆర్ చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ప్రశ్నలకు జవాబు చెప్పాల్సి వస్తుందనే సభ నుంచి పారిపోయారని విమర్శించారు. 2021 నాటికి 21 లక్షల 93వేల 50 ఎకరాలను పార్టు బి కింద నిషేధిత జాబితాలో పెట్టారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2023 నాటికి ధరణితో తెలంగాణ సమాజానికి కేసీఆర్ గుండు కొట్టారని విమర్శించారు. ధరణిని అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ నేతలు విచ్చలవిడిగా సంపాదించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు, దళారీలు వేర్వేరు కాదని ఇద్దరూ ఒకటేనని రేవంత్ రెడ్డి అన్నారు. కండువా వేస్తే బీఆర్ఎస్ నేత, కండువా తీస్తే దళారీ అని అభివర్ణించారు. అధికారంలోకి వచ్చాక భూముల సమస్య పరిష్కారం కోసం తలలు బద్దలు కొట్టుకున్నామన్నారు. తెలంగాణకు చెందిన 2.5కోట్ల ఎకరాల భూమి డేటా మాఫియా చేతికి వెళ్లిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రజలకు చెందిన భూముల సంపూర్ణ సమాచారాన్ని మాఫియా చేతికి ఇచ్చారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సభలో ఉన్నప్పుడే 22ఏ బండారం బయటపెట్టాలని భావించానని తెలిపారు. ఆ విషయం తెలిసి కావాలనే బీఆర్ఎస్ సభ్యులు సస్పెండ్ అయ్యేలా వ్యవహరించారన్నారు. బండారం బయటపడుతుందనే బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి పారిపోయారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ధరణి 2010లో ఒడిశాలో మొదలైందని రేవంత్ రెడ్డి అన్నారు. 2014లో కాగ్? ధరణిపై తీవ్రంగా ఆక్షేపించిందన్నారు. 2018లో ధరణి కాంట్రాక్టును ఐఎల్?ఎఫ్?ఎస్? దక్కించుకుందని వివరించారు. ఐఎల్?ఎఫ్ఎస్?, ధరణిని టెరాసిస్ అనే కంపెనీకి అమ్ముకుందని విమర్శించారు. టెరాసిస్ కంపెనీలో శ్రీధరరాజుకు వాటా ఉందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. బుధవారం శాసనసభలో మాట్లాడిన ఆయన, ఈ విచారణను 30 రోజుల్లోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కేసీఆర్‌కు 700 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందో లేదో నిగ్గుతేల్చాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ విషయాన్ని కేసీఆర్ ఎందుకు వెల్లడించలేదని ఆయన ప్రశ్నించారు. విచారణలో ఆ భూమి ప్రభుత్వానిదని తేలితే, దాన్ని నిరుపేదలకు పంచిపెడతామని సభలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కుటుంబానికి ఉన్న భూముల వివరాలను కూడా రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ కుటుంబానికి సిద్దిపేటలో 67.5 ఎకరాలు, కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. తొమ్మిది జిల్లాల పరిధిలోని 24 మండలాల్లో కల్వకుంట్ల కుటుంబానికి మొత్తం 439 ఎకరాల భూమి ఉందని ఆయన పేర్కొన్నారు. జోగినపల్లి సంతోష్ కుమార్ కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్ రావుకు 52 ఎకరాలు, కొండల్ రావుకు 48 ఎకరాల భూమి ఉందని వెల్లడించారు. కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్‌పై తాను బాంబులు ఎందుకు వేస్తానని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. నేనేమైనా బిన్ లాడెన్‌నా అని ఆయన ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. అదే సమయంలో, ఎల్బీనగర్ పరిధిలోని జీవో 118 కింద ఉన్న భూముల క్రమబద్ధీకరణపై కూడా సీఎం కీలక ప్రకటన చేశారు. ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సుమారు 9,500 మందికి త్వరలోనే శుభవార్త అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

'సంజీవని'తో నిరంతర వైద్యం

59.38 లక్షల మందిలో అధిక రక్తపోటు, 48.32 లక్షల మందిలో మధుమేహం గుర్తించినట్లు తెలిపారు. వ్యాధి గుర్తించిన వారికి సకాలంలో వైద్యం అందేలా 'సంజీవని' ద్వారా సేవలను అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. సెప్టెంబర్ 17 ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం సందర్భంగా మంత్రి బుధవారం ప్రకటన విడుదల చేశారు. ముందస్తు పరీక్షలతో వ్యాధి గుర్తింపు.. రక్తపోటు, మధుమేహంతో పాటు నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధులను తొలిదశలోనే గుర్తిస్తే చికిత్స సులభమవుతుందన్నారు. రాష్ట్రంలో 18 ఏళ్లు పైబడిన వారికి ఎన్‌సీడీ 4.0 ద్వారా విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. క్యాన్సర్ పరీక్షల్లో అనుమానం ఉన్న వారిని తదుపరి పరీక్షలు, అవసరమైన చికిత్స కోసం పంపిస్తున్నామని చెప్పారు. వ్యాధి గుర్తించిన తర్వాత వైద్యం అందడంలో జాప్యం లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు. అవసరమైన మందులు సరైన మోతాదులో, సరైన సమయంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 'సంజీవని'తో నిరంతర వైద్యం.. పరీక్షల్లో వ్యాధి ఉన్నట్లు తేలిన తర్వాత రోగికి తదుపరి వైద్యం అందడంలో ఎలాంటి అంతరాయం ఉండకూడదన్నారు. 'సంజీవని' ద్వారా పరీక్షలు, చికిత్స, మందులు, తదుపరి పర్యవేక్షణ వంటి సేవలను అనుసంధానం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా వైద్యం పొందేలా సేవలను కొనసాగించాలని సూచించారు. ప్రతి రోగి ఆరోగ్య వివరాలను డిజిటలీకరణ చేస్తున్నామని తెలిపారు. సంజీవని ద్వారా రోగులకు ఆరోగ్య భద్రత మరినీత పెరుగుతుందని చెప్పారు. మందుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ.. రోగికి అవసరమైన మందులు సరైన మోతాదులో, సరైన సమయంలో అందడం చికిత్సలో కీలకమన్నారు. వైద్యుల సూచనల మేరకు మందులు తీసుకునేలా రోగులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. రోగులు తాము గతంలో తీసుకున్న చికిత్స, ప్రస్తుతం వాడుతున్న మందుల వివరాలను వైద్యులకు స్పష్టంగా తెలియజేయాలని, సొంతంగా మందుల మోతాదును మార్చడం లేదా నిలిపివేయడం చేయకూడదని తెలిపారు.

పీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితి 25,000

సమావేశంలో వివరంగా వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో దేశవ్యాప్తంగా సుమారు 51 లక్షల మంది ఉద్యోగులకు నేరుగా లబ్ధి చేకూరనుందని ఆయన తెలిపారు. ఈ సామాజిక భద్రతా పథకం విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం తరఫున రూ. 11,339 కోట్ల నిధులను ఖర్చు చేయబోతోంది. ఈ నిర్ణయం సెప్టెంబర్ 17 నుంచే అమలులోకి రానుంది. గతంలో 2004 నుంచి 2014 వరకు పీఎఫ్ వేతన పరిమితి ఎలాంటి మార్పూ లేకుండా కొనసాగింది. అనంతరం సెప్టెంబర్ 2014లో దీనిని రూ. 15,000కు పెంచారు. దాదాపు దశాబ్ద కాలం తర్వాత మళ్లీ ఇప్పుడు రూ. 25,000కు పెంచడం విశేషం. అనేక రాష్ట్రాల్లో కనీస వేతనాలు ఇప్పటికే రూ. 15,000 కంటే దాటిపోయిన నేపథ్యంలో 2014 పరిమితి కాలం చెల్లినదైందని, అందుకే సమగ్ర సంప్రదింపుల తర్వాత ఈ సీలింగ్‌ను రూ. 25 వేలకు పెంచినట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రూ. 15,000 కంటే ఎక్కువ జీతంతో కొత్తగా ఉద్యోగంలో చేరే చాలామందికి పీఎఫ్, పెన్షన్, సంబంధిత బీమా రక్షణ లభించేది కాదు. తాజాగా వేతన సీలింగ్‌ను రూ. 25,000కి పెంచడం వల్ల రూ. 15,000 నుంచి రూ. 25,000 మధ్య సంపాదించే మధ్యతరగతి ఉద్యోగులందరూ ఇకపై చట్టబద్ధంగా ఈపీఎఫ్ పరిధిలోకి వస్తారు. ఇది ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్లను పెంచడమే కాకుండా, ప్రైవేటు సంస్థల యాజమాన్యాలకు తమ సిబ్బందికి మెరుగైన సామాజిక భద్రత కల్పించేందుకు ఉపయోగపడుతుంది.

సౌదీకి హుతీల మరో భారీ షాక్..!

అమెరికా ఎఫ్-15 జెట్ కూల్చివేత..!

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 16 : పశ్చిమాసియాలో సౌదీ అరేబియా-హుతీల పోరు మరింత తీవ్రమవుతోంది. యెమెన్ లో ప్రభుత్వానికి సౌదీ అరేబియా మద్దతిస్తున్న నేపథ్యంలో.. అక్కడ రెబెల్స్ గా ఉన్న హుతీలు ఎదురుదాడులకు దిగుతున్నారు. ఇదే క్రమంలో ఎర్ర సముద్రంలోని బాబ్ ఎల్-మాండెబ్ ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తాజాగా ప్రకటించారు. తాజాగా మరో అడుగు ముందుకేసి సౌదీ అరేబియాలోని ముస్లింల పవిత్ర నగరం మక్కాపై డ్రోన్లు ప్రయోగించారు. అయితే వీటిని సౌదీ సమర్ధంగా అడ్డుకుని మక్కాలో అలర్ట్ ప్రకటించింది. ఈ ఘటన చోటు చేసుకున్న కొద్ది గంటల్లోనే యెమెన్ గగనతలంపై ఎగురుతున్న సౌదీ ఎఫ్ 15 ఫైటర్ జెట్ ను కూల్చేసినట్లు హుతీలు ప్రకటించారు. మిత్రదేశం అమెరికా నుంచి తీసుకుని వాడుతున్న ఎఫ్15 ఫైటర్ జెట్ ను హుతీలు కూల్చేయడం తీవ్ర సంచలనం రేపుతోంది. నిన్న మొన్నటివరకూ హుతీల్ని యెమెన్ లో ఇరాన్ మద్దతు కలిగిన చిన్న రెబెల్ గ్రూప్ గా పరిగణించిన వారికి ఇప్పుడు వారి సత్తా తెలుస్తోంది. ఇరాన్ ఇచ్చిన క్షిపణులు, డ్రోన్లతో సౌదీ మీద హుతీలు చేస్తున్న యుద్ధం నిత్యం వార్తల్లో నిలుస్తోంది.యెమెన్‌లోని వివాదాస్పద మరిబ్ ప్రావిన్స్ గగనతలంలో సౌదీ అరేబియాకు చెందిన ఎఫ్-15 యుద్ధ విమానాన్ని విజయవంతంగా కూల్చివేసినట్లు హుతీ సైనిక దళాలు ప్రకటించాయి. తమ స్వదేశీ సాంకేతికతతో తయారు చేసిన ఉపరితలం నుండి గగనతలంలోకి దూసుకెళ్లే అత్యాధునిక క్షిపణి సహాయంతో ఈ విమానాన్ని నేలకూల్చినట్లు హుతీ ప్రతినిధి యాహ్యా సారీ తెలిపారు. అయితే హుతీల ఆరోపణలను సౌదీ అరేబియా ప్రభుత్వం ధృవీకరించలేదు. మక్కా నగరం తమకు అత్యంత పవిత్రమైనదని, దాని భద్రత విషయంలో ఎలాంటి రాజీపడే ప్రసక్తి లేదని సౌదీ సంకీర్ణ దళాలు హెచ్చరించాయి. కాగా తాము పవిత్ర ఇస్లామిక్ క్షేత్రాలకు ఎలాంటి హాని తలపెట్టలేదని హుతీ ప్రతినిధులు స్పష్టం చేశారు.

దానం అనర్హతపై విచారణ వాయిదా

హైదరాబాద్, సెప్టెంబర్ 16 : ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారం పై హైకోర్టులో కీలక వాదనలు జరిగాయి. దానం బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరటం పైన హైకోర్టులో దాఖలైన పిటీషన్ ను న్యాయస్థానం విచారణ చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే కాంగ్రెస్ బీ-ఫారంతో సికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి పోటీచేయడం ఈ కేసులో కీలకంగా మారింది. ఈ పిటీషన్ ను విచారణ చేసిన న్యాయస్థానం ఈ రోజు తీర్పు వెల్లడించాల్సి ఉండగా శుక్రవారానికి వాయిదా వేసింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారం పై హైకోర్టు శుక్రవారం తీర్పు వెల్లడి చేయనుంది. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్ని క్రై, ఆ తర్వాత కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన దానంపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లను స్పీకర్ కొట్టివేసారు దీంతో.. ఇదే అంశం పైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్‌సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ చేసింది. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన దానం నాగేందర్.. ఆ పార్టీకి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్‌లో చేరారని, పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాదులు గండ్ర మోహన్‌రావు, కే వివేక్‌రెడ్డి ఇప్పటికే హైకోర్టుకు తెలిపారు. ముఖ్యంగా దానం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే కాంగ్రెస్ బీ-ఫారంతో సికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి పోటీచేయడం ఈ కేసులో అత్యంత కీలక ఆధారమని తమ వాదనల్లో స్పష్టం చేసారు. అదే విధంగా పార్టీ ఫిరాయింపును నిర్ధారించేందుకు అసెంబ్లీ లోపల ఎమ్మెల్యే వ్యవహరించిన తీరును మాత్రమే పరిగణనలోకి తీసుకోవాల న్న స్పీకర్ వైఖరిని పిటిషనర్లు వ్యతిరేకించారు. మరో పార్టీ తరఫున పోటీచేయడం ద్వారా అసలు పార్టీ పట్ల తన రాజకీయ అనుబంధాన్ని వదులుకు న్నట్టు స్పష్టమవుతున్నప్పుడు వేరే ఆధారాల కోసం చూడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. స్పీకర్ నిర్ణయం న్యాయపరమైన పరిశీలనకు లోబడి ఉంటుందని, స్పీకర్ అధికారాలు అపరిమిత మైనవి కావని వాదించారు. పిటిషనర్ల వాదనలతో దానం నాగేందర్ న్యాయవాది వ్యతిరేకించారు. ఆయన బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేయలేదని, కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వాన్ని తీసుకున్నట్టు ఎకడా ప్రకటించలేదని తెలిపారు. దానం ఇప్పటికీ అసెంబ్లీ రికార్డుల్లో బీఆర్ఎస్ సభ్యుడిగానే ఉన్నారని చెప్పారు. దానం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసినంత మాత్రాన అసెంబ్లీ సభ్యత్వం కోల్పోయినట్టు భావించరాదని వాదించారు. వాదనలు విన్న తరువాత ధర్మాసనం ఈ రోజు వెల్లడించాల్సి ఉండగా.. శుక్రవారానికి వాయిదా వేస్తూ న్యాయ స్థానం నిర్ణయం తీసుకుంది.

పెరిగిన ఉల్లి ధరలు

మలక్‌పేట మార్కెట్లో 45 నుంచి 50 పలుకుతుండగా బహిరంగ మార్కెట్లలో కిలో రూ.70 నుంచి 80 పలుతోంది.మార్కెట్లో వీటి ధర ఇలా ఉంటే బహిరంగ మార్కెట్లో వీటి ధర ఇలా ఉండటంతో వినియోగదారులు వీటిని కొనుగోలు చేయాలంటే భయపడిపోతున్నారు. గతంలో కిలో ఉల్లి రూ. 100 వరకు పలికి వినియోగ దారులు ఆందోళకు గురి చేసింది. దాంతో కేంద్ర ప్రభుత్వం వీటి మీద ప్రత్యేక దృష్టి పెట్టి పాకిస్తాన్, చైనా వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకుని రాష్ట్రాలకు సరఫరా చేసిన విషయం తెలిసిందే.ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే తిరిగి అదే పరిస్థితి వస్తుందేమో అని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితికి ప్రధాన కారణం సకాలంలో వర్షాలు పడక పోవడమే కాకుండా ఒక వేళ పండినా పంట మరిన్ని కనుగొనండి క్రికెట్ గేర్‌ను కనుగొనండి అంతర్జాతీయ వార్తలు ప్రపంచ పటాలు పరిశీలించండి చేతికి అందివచ్చే వరకు అనేక సమస్యలు ఉత్పన్నం కావడంతో ఇటువంటి పరిస్థితి ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు.సాధారణ రోజుల్లో ఉల్లి గడ్డ మహారాష్ట్ర, కర్నాటక, ఏపీల నుంచి రోజు 8 వేల క్వింటాళ్ళ నుంచి 10 వేల క్వింటాళ్ళు మార్కెట్లకు తరలి వచ్చేవని కాని గత కొద్ది రోజులుగా 5 నుంచి 7 క్వింటాళ్ళ వరకు మాత్రమే వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.మన రాష్ట్రం ఉల్లి కోసం పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు మీద అదే విధంగా ఉల్లిని ఎక్కువగా పండించే మహారాష్ట్ర ,కర్నాటకల మీద ఆధార పడుతోంది. కాని ప్రస్తుతం ఆయా రాష్ట్రాలో కూడా పంట దిగుబడి తగ్గడంతో ఉల్లి ధరలు ఒక్కసారి ఆకాశాన్ని అంటుతున్నాయి.పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుంచి నగరానికి కేవలం రెండు మూడు లారీలు మాత్రమే వస్తున్నాయి. దీంతో మనం మహారాష్ట్ర మీద ఆధారపడాల్సి వస్తోంది. గతంలో మహారాష్ట్ర నుంచి ఆశించిన దానికి కంటే ఎక్కువ కావడంతో స్టాకును నిల్వ చేసుకున్న వారు ప్రస్తుతం పంట దిగుబడి తగ్గి ధర పెరగడంతో ఆ ప్రాంత రైతులు వాటిని నగరంలోని మార్కెట్లకు తరలించి విక్రయిస్తున్నారు. మరిన్ని కనుగొనండి తాజా వార్తలు సేవ తాజా వార్తలు చదవండి ఇ-పేపర్ యాక్సెస్‌-ూశ్రీంశీ =ఝు౦ - జీరం లోయ మావోయిస్టు దాడి కేసు.. 10 మందికి మరణశిక్ష అయితే ప్రస్తుతం మహారాష్ట్రలో కూడా ఉల్లి ధర కిలో రూ.25 నుంచి 27 పలుకుతుండగా నగర మార్కెట్లో వాటి ధర కిలో రూ.40 నుంచి 45 పలుకుతోంది. ఉల్లి దిగుమతి చేసే రాష్ట్రాల్లో పంట దిగుబడి తగ్గడంతో ఇటువంటి పరిస్థితి ఏర్పడిందని, మరి కొద్ది రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని మార్కెటింగ్ శాఖ అధికారులు అంటున్నారు. అయితే కొంత వ్యాపారస్తులు ఉల్లి దిగుమతులు అధికంగా ఉన్నప్పుడు వాటిని గోడౌన్లలో దాచి కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ అంశంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిపైదాడులు నిర్వహించి వినియోగదారులకు సాధారణ ధరలో అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

జీరం ఘాటీ నరమేధం కేసులో మరణశిక్ష

2013లో జీరం ఘాటీ అటవీ ప్రాంతంలో సుమారు 150 మందికి పైగా మావోయిస్టులు జరిపిన ఆకస్మిక దాడిలో ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ అగ్రనాయకత్వం తుడుచుపెట్టుకుపోయింది. ఈ దారుణ నరమేధంలో కేంద్ర మాజీ మంత్రి విద్యాచరణ్ శుక్లా, నాటి పీసీసీ అధ్యక్షుడు నంద్ కుమార్ పటేల్, ఆయన కుమారుడు దినేష్ పటేల్, 'సల్వా జుడుం' వ్యవస్థాపకుడు మహేంద్ర కర్మా సహా మొత్తం 29 మంది ప్రాణాలు కోల్పోయారు. దోషులపై భారత శిక్షా స్మృతిలోని హత్య, కుట్ర సెక్షన్లతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఎన్ఐఏ కోర్టు ఈ కఠిన శిక్షను ఖరారు చేసింది. భారత రాజకీయ మరియు భద్రతా చరిత్రలో చోటుచేసుకున్న అతిపెద్ద తీవ్రవాద దాడుల్లో ఒకటైన ఈ కేసులో 13 ఏళ్ల తర్వాత బాధితుల కుటుంబాలకు న్యాయం జరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఓటుకు నోటు కేసులో దర్యాప్తు వేగవంతం

నిరోధక శాఖ (ఏసీబీ) కేసు చట్టపరంగా చెల్లదని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారం ముమ్మాటికీ ప్రజాప్రాతినిధ్య/ఎన్నికల నిబంధనలకు సంబంధించిందని, దీనిపై దర్యాప్తు చేసే అధికారిక పరిధి ఏసీబీకి లేదని స్పష్టం చేశారు. 2015లో కేసు నమోదైన నాటికి అమల్లో ఉన్న చట్టాలను ప్రస్తావిస్తూ... నాటి నిబంధనల ప్రకారం లంచం ఇవ్వడం/తీసుకోవడం అనే ప్రక్రియను ఎన్నికల కేసుగా చూడాలి తప్ప, అవినీతి నిరోధక చట్టం కింద నేరంగా పరిగణించలేమని న్యాయవాదులు వాదించారు.

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యున్ని మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం పోలీస్ కమిషనర్

గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్) : జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఎన్టీపీసీ జ్యోతిభవన్‌కు వచ్చిన సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యున్ని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

హర్ష కేతన్ ఫౌండేషన్ ప్రారంభించిన ఎస్సై నవిత

హర్షకేతన్ ఫౌండేషన్ సురేష్‌ని అభినందించిన ఎస్సై

మధిర ది క్రైమ్ న్యూస్ సెప్టెంబర్ 16:సమాజ సేవే లక్ష్యంగా హర్ష కేతన్ ఫౌండేషన్ ను మధిరలో బుధవారం నాడు ఘనంగా ప్రారంభించారు. మధిర టౌన్ ఎస్ఐ నవిత ముఖ్య అతిథిగా హాజరై ఫౌండేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవిత మాట్లాడుతూ.. హర్ష కేతన్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు విద్య, నిరుపేదలకు అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. సమాజంలో అందరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ ద్వారా పేదలకు నిత్యావసర సరుకులు, విద్యార్థులకు పుస్తకాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్ఐ నవిత తమ ఫౌండేషన్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లంకా కొండయ్య సర్పంచ్ సిద్ధి పోగు ప్రసాద్ పుతుంపాక కృష్ణ ప్రసాద్ ఎమ్మార్పీఎస్ నాయకులు దాస్ గారు ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు.

వినాయకుడి పూజల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బండి రమేష్

కూకట్ పల్లి సెప్టెంబర్ 16 (ది క్రైమ్ న్యూస్) : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మూసాపేట్ డివిజన్లో తూము రజినీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగాలిబండి రమేష్ మాట్లాడుతూ, వినాయక చవితి పండుగ ప్రజలందరిలో భక్తి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. కార్యక్రమంలో పుష్పారెడ్డి, తూము సంతోష్, ఎల్లారావు, సతీష్ గౌడ్, కర్రెమ్మ, ఇజాజ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాలకు పాలాభిషేకం.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఎమ్మార్వోలకు వినతి.

కూకట్ పల్లి సెప్టెంబర్ 16 (ది క్రైమ్ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర బిజేపి ఇచ్చిన పిలుపు మేరకు, 1948లో ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసి, నిజాం పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పించడంలో కీలక పాత్ర పోషించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కి కృతజ్ఞతగా కూకట్‌పల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత్‌నగర్ డివిజన్ పరిధిలోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నగర్, మూసాపేట్ డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో ఉన్న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాలను శుభ్రపరిచి, పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని సర్దార్ పటేల్ విగ్రహాలను శుభ్రపరిచి, పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని కోరుతూ, కూకట్‌పల్లి, బాలానగర్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయాల్లో స్థానిక ఎమ్మార్వోలకు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడం తెలంగాణ చరిత్రలో అత్యంత ముఖ్యమైన ఘట్టమని అన్నారు. నిజాం పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పించడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వం చారిత్రాత్మకమైనదని పేర్కొన్నారు.1948 సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు జరిగిన ఆపరేషన్ పోలో అనంతరం హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిందని, సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా గుర్తించి అధికారికంగా నిర్వహించడం ద్వారా ఆ చారిత్రక ఘట్టాన్ని భావితరాలకు తెలియజేయవచ్చని అన్నారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన మహనీయులను స్మరించుకోవడం, వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజేశ్వరరావు అన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ డివిజన్ల నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దళితులంటే రసమయి బాలకిషన్‌కు ఇంత చిన్నచూపా

కనకం విద్యాసాగర్ డీసీసీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్16(ది క్రైమ్ న్యూస్) అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనిచిత వాక్యాలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీల వ్యాఖ్యల వ్యవహారం ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరగడంతో పాటు, శాసనమండలిలోనూ చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. మానకొండూరు ఎమ్మెల్యే.రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు,ఈ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించిన విషయం తెలిసిందే. అనంతరం కొందరు టిఆర్ఎస్ నాయకులు ఆ ప్రదేశాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేసిన ఘటనపై దళిత సంఘాలు దళిత కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశాయి. అయితే మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దళితుల ఆత్మగౌరవానికి సంబంధించిన ఈ ఘటనపై ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదు? అని ప్రశ్నిస్తున్నాను అని అన్నారు.ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన వ్యక్తిగత వివాదంపై. తొక్కుతా,చీరుత,బండ కెక్కి చాపను రాకినట్టు రాకుతా అని స్పందించడానికి ముందుకు వచ్చిన రసమయి బాలకిషన్ , యావత్ దళిత సమాజం మనోభావాలను ప్రభావితం చేసిన ఘటనపై ఒక్క మాటైనా ఎందుకు మాట్లాడలేదు,దళితుల ఆత్మగౌరవం విషయంలో ఆయన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని కోరుతున్నాను.మరోవైపు, రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దళితుల సమస్యలను అసెంబ్లీలో బలంగా ప్రస్తావిస్తూ వారి ఆత్మగౌరవం కోసం తన గళాన్ని వినిపిస్తున్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద జరిగిన ఘటనపై దళిత సమాజం తరపున స్పందించి, చర్యలు తీసుకునే దిశగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ కి యావత్ దళిత సమాజం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.దళితుల ఆత్మగౌరవం కోసం మా పోరాటం కొనసాగుతుందని అన్నారు.

ప్రత్యేక తనిఖీ బృందం మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం

మధిర ప్రతినిధి ది క్రైమ్ న్యూస్ సెప్టెంబర్ 16 : ప్రాంతీయ ఉప సంచాలకులు మార్కెటింగ్, వరంగల్ వారి ఆదేశాల మేరకు, ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో మార్కెట్ యార్డులు, కోల్డ్ స్టోరేజీలు చెక్‌పోస్టుల ద్వారా రవాణా అయ్యే వివిధ రకాల సరుకుల వ్యాపార కార్యకలాపాలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ బృందం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర చైర్మన్ బండారు నరసింహారావు ఖమ్మం జిల్లా మార్కెటింగ్ అధికారి రత్నం సంతోష్ కుమార్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కోల్డ్ స్టోరేజీ యజమానులు మిర్చి వ్యాపారులతో మార్కెట్ నిబంధనలు, మార్కెట్ ఫీజు చెల్లింపు మరియు ట్రేడింగ్ లైసెన్సుల ప్రాముఖ్యతపై చర్చించారు. మార్కెట్ కమిటీ పరిధిలో మిర్చి వ్యాపారం నిర్వహించే ప్రతి వ్యాపారి మరియు కోల్డ్ స్టోరేజీ యజమాని నిబంధనల ప్రకారం తప్పనిసరిగా ట్రేడింగ్ లైసెన్స్ పొందాలని చైర్మన్ బండారు నరసింహారావు సూచించారు. ట్రేడింగ్ లైసెన్సులు పొందడం ద్వారా వ్యాపార కార్యకలాపాలను చట్టబద్ధంగా నిర్వహించడంతో పాటు, మార్కెట్ కమిటీ ఆదాయాన్ని పెంపొందించేందుకు మరియు మార్కెట్ ఫీజు లీకేజీని అరికట్టేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న మిర్చి వ్యాపారులు కోల్డ్ స్టోరేజీ యజమానులు ట్రేడింగ్ లైసెన్సులు తీసుకోవడానికి అంగీకరించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా మార్కెటింగ్ అధికారి రత్నం సంతోష్ కుమార్ ప్రత్యేక తనిఖీ బృందం సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర సిబ్బంది, మిర్చి వ్యాపారులు మరియు కోల్డ్ స్టోరేజీ యజమానులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన తుమ్మలూరు కాంగ్రెస్, బిజెపి,నేతలు.

బిఆర్ఎస్ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించిన మాజీమంత్రి.

మహేశ్వరం సెప్టెంబర్ 16, (ది క్రైమ్ న్యూస్) : బిఆర్ఎస్ పార్టీలో తుమ్మలూరు కు చెందిన కాంగ్రెస్ బిజెపి నేతలు భారీగా శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కటికల శ్రీహరి ఆధ్వర్యంలో నగరంలోని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ బిజెపి నేతలకు బిఆర్ఎస్ కండువాలు కప్పి ఆమె పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పార్టీలో చేరిన ప్రతి నాయకుడికి బిఆర్ఎస్ పార్టీ గౌరవం ఇస్తుందని ఆమె స్పష్టం చేశారు. కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తను పార్టీ కలుపుకొని ముందుకు సాగుతుందని ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు బిఆర్ఎస్ పార్టీ బలోపేతం ఎంతో అవసరమని ఆమె అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త ప్రజల మధ్యలో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మధిరలో జీవి అకాడమీ దోపిడీ

సరైన ప్లే గ్రౌండ్ లేకుండానే భారీ ఫీజుల వసూలు!

తల్లిదండ్రుల జేబులకు చిల్లు పెడుతున్న జీవి అకాడమీ

- ఫీజుల పేరుతో అడ్డగోలు దోపిడీ

మధిర జీవి అకాడమీలో సౌకర్యాలు శూన్యం

- ఫీజులు మాత్రం ఆకాశాన్ని తాకుతున్నాయ్!



మధిర ప్రతినిధి ది క్రైమ్ న్యూస్ సెప్టెంబర్ 16: పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన జీవి అకాడమీ (జీవీ అకాడమీ) తీరుపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఫీజుల పేరుతో తల్లిదండ్రుల జేబులకు చిల్లు పెడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జీవి అకాడమీలో నర్సరీ నుండి పదో తరగతి వరకు వందలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే పిల్లల శారీరక, మానసిక వికాసానికి ఎంతో అవసరమైన లిసరైన ప్లే గ్రౌండ్ (ఆట స్థలం) లేదనిలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇరుకైన భవనంలోనే పాఠశాలను నడుపుతూ, ఆట స్థలం లేకుండా పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫీజుల దోపిడీ!.. సౌకర్యాలు లేకపోయినా, ఫీజులు మాత్రం ఆకాశాన్ని అంటుతున్నాయి స్కూళ్ల కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, బుక్స్, యూనిఫామ్, ట్రాన్స్ పోర్ట్ పేరుతో అధిక మొత్తంలో డబ్బులు గుంజుతున్నారని, దీనివల్ల సామాన్య, మధ్య తరగతి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.

జై భీమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభినందన సభ

విద్యా చైతన్యానికి నిదర్శనంగా రొంపిమల్ల

జై భీమ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థికి ఘన సన్మానం

మధిర ప్రతినిధి ది క్రైమ్ న్యూస్ సెప్టెంబర్ 16: మధిర మండలం రొంపిమల్ల గ్రామంలో మంగళవారం రాత్రి జై భీమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన సభ నిర్వహించారు. ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించి ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన గ్రామానికి చెందిన గొల్లమందల ఏక్తా రుక్మిణిని ఘనంగా సన్మానించారు. తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రొంపిమల్ల గ్రామ సర్పంచ్ బాజినేని మల్లేశ్వరి ఆంజనేయులు, ఉప సర్పంచ్ తలపురెడ్డి నాగేంద్ర శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గొల్లమందల సునీత, మల్లారం సర్పంచ్ మందడపు లక్ష్మి ఉపేందర్, సిరిపురం సర్పంచ్ దుంప పద్మా వెంకటేశ్వరరెడ్డి, రొంపిమల్ల హెచ్‌ఎం పిల్లి నరసింహారావు, టీచర్ రాజు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమా నికి శంకరన్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఐనాల సైదులు ప్రధాన వక్తగా హాజరై మాట్లాడారు. ఉన్నత విద్యను కేవలం మార్కుల కోసం కాకుండా క్రమశిక్షణ, అంకితభావంతో సాధించాలని అన్నారు. ఉద్యోగం కోసం కాకుండా జ్ఞానాన్ని, ఉన్నతంగా బ్రతకడానికి సాధనంగా భావించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దినప్పుడే ఉత్తమ సమాజం ఏర్పడుతుందన్నారు. చదువును ఒత్తిడిగా కాకుండా ఆనందిస్తూ సవాల్ గా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. రొంపిమల్ల గ్రామ చరిత్రలోనే మూడు తరాలలో తొమ్మిది మంది డాక్టర్లుగా ఎదగడం, ఒక చిన్న గ్రామం నుండి 90 మందికి పైగా గ్రాడ్యుయేట్స్ ఉండడం ఈ గ్రామ విద్యా చైతన్యానికి నిదర్శనమని, ఇది ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు. చదువే ఆస్తి, చదువే భవిష్యత్తు అని, ఒక విద్యార్థి బాగా చదివితే ఒక కుటుంబం బాగుపడుతుందని, ఒక గ్రామం చదువుకుంటే ఆ గ్రామమే బాగుపడుతుందని గ్రామస్తులకు ఉద్బోధించారు. అనంతరం ఏక్తా రుక్మిణి, ఆమె తల్లిదండ్రులు మోహన్ దాస్, క్రాంతి కుమారిలను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షురాలు గొల్లమందల అరుణ కుమారి, ఫౌండర్ కారుమంచి లక్ష్మి తిరుపతమ్మ, ట్రెజరర్ ప్రవీణ్ కుమార్, గొల్లమందల నాగేశ్వరరావు, గొల్లమందల బాబురావు, గొల్లమందల రవీంద్ర, వేల్పుల ప్రదీప్, కారుమంచి కృష్ణ, తడకమళ్ల బాబు, బలగాని నాగరాజు, కంభంపాటి రవి, కనకపుడి రాము, కనకపుడి మురళి, డాక్టర్ రాఘవేంద్ర, గొల్లమందల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ఓబుల లక్ష్మారెడ్డి, శీలం రామిరెడ్డి, శీలం కృష్ణారెడ్డి, తలపరెడ్డి నారాయణరెడ్డి, గొల్లమందల ఆనందరావు, షేక్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఏక్తా రుక్మిణిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

సంపాదకీయం

ప్రపంచ దేశాలు చొరవ తీసుకోవాలి

ప్రపంచవ్యాప్తంగా నేడు జరుగుతున్న యుద్ధాలపై ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ యుద్ధాలవల్ల ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభం లోకి నెట్టింది. నేడు పలు దేశాల మధ్య యుద్ధాల వల్ల అన్ని దేశాలలో నిత్యావసర ధరలు ఎగిసిపడుతున్నాయి. వాస్తవానికి యుద్ధాలు మానవాళికి అపారమైన నష్టాన్ని మిగిల్చాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో కోట్లాది మంది సైనికులు, ప్రజలు మరణించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణుశక్తి, సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో మరింత భయంకరమైన విధ్వంసం జరిగింది. దాదాపు ఎనిమిది కోట్ల మంది ప్రాణ నష్టం, లక్షల కోట్ల ధన నష్టం జరిగింది. దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలాయి. అయినా, ప్రపంచానికి శాశ్వత శాంతి లభించలేదు. లీగ్ ఆఫ్ నేషన్స్, ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలి వంటి సంస్థలు ఏర్పడినా ప్రపంచంలో యుద్ధాలు ఆగలేదు. సామ్రాజ్యవాదం, ఆర్థిక ఆధిపత్యం, మతపరమైన విద్వేషాలు, పరోక్ష యుద్ధాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. రెండు ప్రపంచ యుద్ధాల అనంతరం కొరియా, వియత్నాం యుద్ధాలు కూడా లక్షలాది ప్రాణాలను బలి తీసుకున్నాయి. పాలస్తీనా--ఇజ్రాయెల్ ఘర్షణలు, ఉక్రెయిన్ యుద్ధం వంటి సంఘటనలు ప్రపంచాన్ని అశాంతి వైపు నెడుతున్నాయి. గతం నుంచి పాఠాలు నేర్చుకోవడంలో మానవజాతి విఫలమవుతోంది. కళింగ యుద్ధానంతరం పశ్చాత్తాపం చెందిన అశోకుడు.. ప్రజల సంక్షేమం, శాంతి, అభివృద్ధి కోసం కృషి చేశాడు. ప్రస్తుతం ప్రపంచంలో అలాంటి పరివర్తన ఎంతవరకు కనిపిస్తోంది?! వసుధైవ కుటుంబకంలో ప్రపంచమంతా ఒక కుటుంబమే. అయినప్పటికీ, ఆధిపత్య ధోరణులు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులు, మతపరమైన ద్వేషాన్ని రెచ్చగొట్టే వర్గాలు యుద్ధానంతర సమాజ దుస్థితిని మరిచిపోతున్నాయి. అణ్వాయుధాలు, ఖండాంతర క్షిపణులు, అపారమైన ఆయుధ సంపత్తి శాంతిని తీసుకురాలేవు. అదే సంపదను పేదరికం, ఆకలి, వైద్యం, విద్య కోసం వినియోగిస్తే ప్రపంచం మరింత సంతోషంగా మారుతుంది. యెమెన్, సూడాన్, అఫ్ఘానిస్థాన్ వంటి దేశాల్లో ప్రజలు నేటికీ ఆకలి, నిరాశ్రయం, అనారోగ్యంతో బాధపడుతున్నారు. మానవాళిపై దయ, ప్రేమ, సహానుభూతి పెరిగినప్పుడే సుస్థిర శాంతి సాధ్యమవుతుంది. శాంతి చర్చలు కేవలం రాజకీయ ప్రయోజనాలకే పరిమితం కాకుండా మానవ సంక్షేమానికి దారి తీయాలి. ప్రపంచ శాంతి స్థాపనలో భారతదేశం తన సాంస్కృతిక వారసత్వం, అహింసా సిద్ధాంతం, “వసుధైవ కుటుంబకం” భావనల ద్వారా మార్గదర్శకత్వం వహించాలి. మరోవైపు పశ్చిమాసియాలో ఇరాన్?తో చేస్తున్న యుద్ధం అమెరికాకు తీవ్ర ఆర్థిక భారంగా మారుతోంది. 2026 ఆగస్టు నాటికి అమెరికా రక్షణ శాఖ ఈ యుద్ధం కోసం సుమారు 38 బిలియన్? డాలర్లు (సుమారు రూ.3.65 లక్షల కోట్లు) మేర ఖర్చు చేసినట్లు కాంగ్రెషనల్? బడ్జెట్ ఆఫీస్? (సీబీఓ) తాజా నివేదికలో పేర్కొంది. ఒక వేళ యుద్ధం తీవ్రత జులై నాటి స్థాయికి పెరిగితే, అమెరికా నెలవారీ యుద్ధ ఖర్చు 3 బిలియన్? డాలర్లకు చేరే అవకాశం ఉందని హెచ్చరించింది.సీబీఓ అనేది అమెరికా కాంగ్రెస్?కు, బడ్జెట్?, ఆర్థిక విశ్లేషణలు అందించే ఒక నిష్పాక్షిక సంస్థ. ఇది తాజాగా “ఇరాన్?పై అమెరికా సైనిక చర్యల ఖర్చు అంచనా” అనే పేరుతో ఒక నివేదికను విడుదల చేసింది. అందులో ఇరాన్?తో యుద్ధానికి సంబంధించిన ఖర్చులను నాలుగు విభాగాలుగా చూపించింది. అవి ఏమిటంటే? రక్షణ శాఖ కార్యకలాపాలు, రవాణా, నిర్వహణ ఖర్చులు; ఆర్మోట్? ఖర్చులు (ఒకదాని కోసం కేటాయించినవి మరొకదానికి వాడడం వల్ల కలిగే నష్టం); సరఫరా అంతరాయాలు, ధరల పెరుగుదల వల్ల కలిగే ఆర్థిక నష్టాలు; దౌత్యపరమైన చర్యలు, విదేశీ సాయం వంటి అదనపు ఖర్చులు. “అమెరికా రక్షణ శాఖ ఖర్చు చేసిన 38 బిలియన్ డాలర్లలో ఎక్కువ భాగం, యుద్ధంలో వాడేసిన మందుగుండు సామగ్రిని, నష్టపోయిన ఆయుధాలను మళ్లీ భర్తీ చేసుకోవడానికి ఖర్చు అయ్యింది. యుద్ధ విమానాల మోహరింపు, ఇంధనం ఖర్చు కూడా ఇందులో భాగంగా ఉంది. వాస్తవానికి యుద్ధం ప్రారంభమైన మొదట్లో ఘర్షణలు చాలా తీవ్రంగా జరిగాయి. ప్రస్తుతం తక్కువ తీవ్రతతో నామమాత్రంగా ఘర్షణలు జరుగుతున్నాయి. ఒకవేళ మే, జూన్? నెలల తరహాలోనే మళ్లీ ఘర్షణలు తీవ్రమైతే, అమెరికా అదనంగా నెలకు 2 బిలియన్? డాలర్లు (సుమారు రూ.19.182 కోట్లు) ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అదే ఈ ఘర్షణలు జులై నాటి తీవ్రతకు పెరిగితే ఆ ఖర్చు నెలకు 3 బిలియన్ డాలర్లు (సుమారు రూ.28,773 కోట్లు)కు చేరుతుంది. యుద్ధం తీవ్రత మరింత పెరిగితే ఆ ఖర్చులు ఇంకా పెరగవచ్చు. రక్షణ శాఖ మాకు అవసరమైన సమాచారాన్ని అందించకపోవడం వల్ల, ప్రభుత్వ డేటాబేస్లు, బహిరంగ నివేదికల ఆధారంగా ఈ అంచనాలు వేశాం” అని సీబీఓ పేర్కొంది. జూన్?లో ట్రంప్ ప్రభుత్వం 87.6 బిలియన్ డాలర్ల అదనపు నిధులు కోరింది.అందులో రక్షణ శాఖకు సంబంధించినవే 67.1 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇందులో ఇరాన్?తో యుద్ధానికి కేటాయించినవి 42.3 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇది సీబీఓ అంచా వేసిన ఖర్చు కంటే 10 శాతం ఎక్కువ కావడం గమనార్హం.క్షిపణి రక్షణ వ్యవస్థల వాడకం భారీగా పెరగడం వల్ల అమెరికా వద్ద మిస్సైల్స్? నిల్వలు భారీగా తగ్గిపోయే ప్రమాదం ఉందని సీబీఓ ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా సైన్యానికి ఇది ఇబ్బందికర పరిణామమేనని స్పష్టం చేసింది. ఇరాన్? వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం వల్ల హర్మూజ్? జలసంధి, ఎర్ర సముద్రం ద్వారా జరిగే చమురు, సహజవాయువు రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు, పెట్రోల్?, డీజిల్, జెట్ ఫ్యూయెల్? ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ ఇంధన ధరల పెరుగుదల వల్ల 2027 మొదటి త్రైమాసికంలో వినియోగ వస్తువుల ధరలు (పీసీఈ) ద్రవ్యోల్బణం మునుపటి అంచనాల కంటే 0.5 శాతం, కోర్ పీసీఈ ద్రవ్యోల్బణం 0.3 శాతం మేర పెరగవచ్చని భావిస్తున్నారు. ఈ ప్రభావం అమెరికా ట్రెజరీ వడ్డీ రేట్లపై కూడా పడే అవకాశం ఉందని, 2026లో మూడు నెలల ట్రెజరీ బిల్లు రేట్లు 0.2 శాతం వరకు పెరగవచ్చని సీబీఓ అంచనా వేసింది. అయితే దౌత్యపరమైన చర్యలు, విదేశీ సహాయానికి అయ్యే అదనపు ఖర్చులను ఇప్పుడే కచ్చితంగా అంచనా వేయలేమని, అది యుద్ధ ముగింపుపై ఆధారపడి ఉంటుందని సీబీఓ పేర్కొంది. ఏదేమైనా ఈ యుద్ధాలు త్వరగా ముగిసిపోతే తప్ప ప్రజలకు కాస్త ఉపశమనం లభించదు. ఆ దిశగా ప్రపంచ దేశాలు చొరవ తీసుకొని యుద్ధాలు జరిగే దేశాల మధ్య సంధి కుదిర్చి మరింత ఆర్థిక సంకోభంలోకి వెళ్ళకుండా చూడాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ముదురుతున్న చమురు సంక్షోభం

పశ్చిమాసియాలో చెలరేగిన యుద్ధం ఇప్పట్లో సమసిపోయే సూచనలు కనిపించడం లేదు. పైగా యుద్ధం కొత్త ప్రాంతాలకు విస్తరిస్తూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలు విసురుతోంది. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణల ప్రభావం ఇప్పటికే గల్ఫ్ దేశాలకు పాకింది. తాజాగా సౌదీ అరేబియాలోని కీలక చమురు మౌలిక సదుపాయాలపై డ్రోన్ దాడులు జరగడం, ఈస్ట్-వెస్ట్ చమురు పైప్‌లైన్ మూసివేయడంతో పరిస్థితి పెనం మీదనుంచి పొయ్యిలోకి పడినట్లయింది. హర్మూజ్ జలసంధికి ప్రత్యామ్నాయంగా సౌదీ అరేబియా ఏర్పాటు చేసుకున్న 1200 కిలోమీటర్ల ఈ పైప్ లైన్ ద్వారా రోజుకు 40 లక్షల బ్యారెళ్ల వరకు చమురును తరలించవచ్చు. ప్రపంచ చమురు సరఫరాలో ఇది దాదాపు నాలుగు శాతం. ఈ పెట్రోలైన్‌ను మూసివేయడంతో భారత్ సహా అనేక దేశాలకు చమురు కొరత తప్పేలా లేదు. ఈ పైప్‌లైన్‌ను లక్ష్యంగా చేసుకుని హూతీలు దాడులకు పాల్పడుతున్నారు. ఇప్పటికే ఎర్ర సముద్రంలో వ్యూహాత్మకంగా కీలకమైన హనిష్ దీవులను హూతీలు స్వాధీనం చేసుకున్నట్టు తాజా సమాచారం. బాబ్-అల్-మందెబ్ జలసంధికి సమీపంలో హూతీల ప్రభావం పెరగడం చమురు రవాణాకు మరో ముప్పుగా పరిణమిస్తోంది. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన రెండు సముద్ర మార్గాలపైనా ఒత్తిడి పెరగడం ఆందోళనకరం. దీని ప్రభావం చమురు మార్కెట్లపై ఇప్పటికే పడింది. బ్రెంట్ ముడిచమురు ధర 107 డాలర్లు దాటింది. ఇది కేవలం చమురు మార్కెట్ సమస్య కాదు. ముడిచమురు ధర పెరిగితే రవాణా వ్యయం పెరుగుతుంది. ఉత్పత్తి వ్యయాలు పెరుగుతాయి. ద్రవ్యోల్బణం అదుపు తప్పే అవకాశం ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెరుగుతుంది. ప్రపంచ ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉంటుంది. అంటే పశ్చిమాసియా యుద్ధ ప్రభావం ప్రపంచంలోని ప్రతి కుటుంబంపైనా పడే పరిస్థితి ఏర్పడుతుంది. భారత్‌పై ఈ పరిణామాలు మరింత ప్రభావం చూపిస్తాయి. మన దేశం తన ముడి చమురు అవసరాల్లో అధిక భాగం దిగుమతుల ద్వారానే సమకూర్చుకుంటోంది. అందువల్ల అంతర్జాతీయ చమురు ధరల్లో భారీ పెరుగుదల దేశ వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం, రూపాయి విలువపై ప్రభావం చూపుతుంది. పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రమే కాకుండా ఎరువులు, రసాయనాలు, రవాణా, పరిశ్రమల వ్యయాలపైనా దాని ప్రభావం ఉంటుంది. అయితే ప్రస్తుత సంక్షోభ సమయంలో భారత్ అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ, దేశంలో ఇంధన సరఫరాలు ప్రస్తుతం స్థిరంగానే ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం గట్టిగా చెబుతోంది. కానీ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందన్నదే అసలు ప్రశ్న. తాత్కాలిక అంతరాయాలను ఎదుర్కోవడం ఒక సవాల్ కాగా, నెలల తరబడి కొనసాగే చమురు సరఫరా సంక్షోభాన్ని ఎదుర్కోవడం మరో సవాల్. పశ్చిమాసియా యుద్ధానికి ముగింపు పలికితే తప్ప ఈ సంక్షోభం తీరదన్నది నిర్వివాదాంశం. యుద్ధంలో ఎవరు గెలిచారు, ఎవరు ఓడిపోయారు అన్న లెక్కల కంటే శాంతి ఎలా నెలకొంటుందన్నదే ముఖ్యమైనది. గల్ఫ్ దేశాలు ఇరాన్‌తో జరపాల్సిన చర్చలను వాయిదా వేయడం వల్ల పరిస్థితి ఎంత సున్నితంగా మారిందో చెప్పడానికి తాజా పరిణామాలే ఒక ఉదాహరణ. దౌత్య మార్గాలను మూసివేసి సైనిక మార్గాన్నే ఎంచుకుంటే సంక్షోభం మరింత విస్తరించే ప్రమాదం ఉంది. అమెరికా, యూరప్, గల్ఫ్ దేశాలు, ఇరాన్ తదితర పక్షాలు తమ తమ ప్రయోజనాల కంటే ప్రపంచ శాంతికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయం ఇది. ముఖ్యంగా హర్మూజ్, బాబ్-అల్-మందెబ్ వంటి అంతర్జాతీయ జలమార్గాల భద్రతకు బలమైన వ్యవస్థ అవసరం. చమురు సరఫరాను ఒక ఆయుధంగా మలచుకుని కొన్ని దేశాలు ప్రపంచాన్ని సంక్షోభంలోకి నెట్టడాన్ని ఇకపై చూస్తూ ఊరుకోలేం. పశ్చిమాసియా యుద్ధం ఇప్పుడు ఆ ప్రాంత ప్రజల సమస్యగా మాత్రమే మిగలలేదు. ఆహార భద్రతకు, అంతర్జాతీయ వాణిజ్యానికి సవాలుగా మారింది. బాంబుల మోత ఆగకపోతే చమురు ధరల మంట ప్రపంచమంతా వ్యాపించే ప్రమాదం ఉంది.

వాణిజ్య పంటలతో రైతులకు శాశ్వత ఆర్థిక భరోసా

ఘనంగా ‘మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్’

ఏలూరు, సెప్టెంబరు 16 : ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామంలో జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖలు అధ్యర్యంలో ఘనంగా ‘మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్’ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొని మొక్కలను నాటారు. అనంతరం రైతుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఫోటో ఎగ్జిబిషన్, సబ్సిడీపై అందిస్తున్న ఆధునిక యంత్రాలు స్టాల్స్ ను పరిశీలించారు. ఆయిల్ ఫామ్ లో మంచి ఫలితాలు సాధించిన ఉత్తమ రైతులకు జ్ఞాపికలు, శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు దీర్ఘకాలికంగా స్థిరమైన, అధిక నిఖర ఆదాయాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం మరియు దిగుబడిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని, మంచి శుభ పరిణామం అన్నారు. జిల్లాలో 52 వేలు మంది రైతులు 1 లక్షా 60 వేలు ఎకరాలు, నూజివీడు నియోజకవర్గంలో 8 వేలు మంది రైతులు 22,965 ఎకరాలు ఆయిల్ పామ్ సాగుచేస్తున్నారని, మరింత పెంచవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 1 ఒక హెక్టారుకు నాలుగు ఏళ్లలో రూ 71 వేలు కూటమి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నామని, జిల్లాలో 7 లక్షలు ఆయిల్ పామ్ మొక్కలు సిద్ధంగా ఉన్నాయని, రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ ప్రోత్సాహానికి, ఉద్యాన శాఖ, ఆయిల్ పామ్ కంపెనీలు ఏపి ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవిట్, నవభారత్, పతాంజలి కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు. జిల్లాలో గడిచిన రెండు సంవత్సరాలలో 22,227 మంది రైతులకు 53,600 ఎకరాల్లో విస్తరించి రూ 34.24 కోట్ల రాయితీని మంజూరు చేశామని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు అవసరమైన రాయితీలు, నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సహకారాన్ని అందిస్తోందని స్పష్టం చేశారు. రైతులు సంప్రదాయ పంటలు నుంచి వాణిజ్య పంటలు వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్ గెలలు కొనుగోలుకు పటిష్టమైన యంత్రాంగం ఉందని, రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా పూర్తి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. మొక్కలు నాటిన నాలుగో ఏడాది నుంచే ఉత్పత్తి మొదలై 30 ఏళ్ల వరకు ఆదాయం పొందవచ్చన్నారు. ఈ లోపు అంతర్ పంటలు వేసుకోవచ్చునని, వీటికి కూడా సబ్సిడీలు ఉన్నాయని రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్-చైర్మన్, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా ఉద్యావన శాఖ అధికారి కె.షాజానాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యస్.కె.హాబీబ్ భాషా, ఆయిల్ పామ్ శాస్త్రవేత్త డా.కె.రామచంద్రుడు, రైతు నాయకులు, రైతులు, కౌలు రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ విద్యాశాఖ మంత్రిపై అవినీతి కేసు నమోదు..

ఆరు ప్రదేశాల్లో పోలీసుల తనిఖీలు

చెన్నై: డీఎంకే నేత, తమిళనాడు మాజీ విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేశ్‌పై అవినీతి కేసు బుక్కైంది. గ్రేటర్ చెన్నై పోలీసులు ఆ కేసు నమోదు చేశారు. ఇవాళ చెన్నైతో పాటు తిరుచ్చి , మరో ఆరు ప్రదేశాల్లో ఒకేసారి పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రైవేటు స్కూళ్ల గుర్తింపు కోసం కోట్లల్లో అవినీతి జరిగినట్లు కేసులో పేర్కొన్నారు. తమిళనాడులో ప్రైవేటు స్కూళ్ల సమాఖ్యకు కార్యదర్శిగా ఉన్న ఇళంగోవన్ ఫిర్యాదు చేశారు. ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల నుంచి ఓ ముఠా డబ్బులు వసూల్ చేసిందని, ప్రభుత్వ అనుమతులు, శాశ్వత గుర్తింపు, అప్‌గ్రేడేషన్, డీటీసీపీ క్లియరెన్స్ కోసం అక్రమ రీతిలో ప్రైవేటు స్కూళ్ల నుంచి అక్రమ రీతిలో వసూల్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదు ఆధారంగా సీసీబీ కేసు నమోదు చేసి, నిందితుడు బీటీ అరాసకుమార్‌ను అరెస్టు చేశారు. ఆ తర్వాత అతన్ని గూండా చట్టం కింద అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు నిందితులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ కేసుకు సంబంధించి 250 మందిని ఎంక్వైరీ చేసినట్లు తెలుస్తోంది. బూటకపు హామీలపై 177 ప్రైవేటు బడుల నుంచి కోట్లాది రూపాయలు వసూల్ చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. నిందితుడి బ్యాంక్ అకౌంట్, అతని కుటుంబం వివరాలను గుర్తించారు. అరాస్‌కుమార్‌కు చెందిన 20 అకౌంట్లను సీజ్ చేశారు. మరో నిందితుడు ముత్తు కుమార్‌పై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రైవేటు స్కూళ్లు, ప్రభుత్వ ఆఫీసుల్లో సబ్మిట్ చేసిన పిటీషన్లు, ఫైనాన్షియల్ రికార్డులు, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, హార్డ్ డిస్క్‌లు, డిజిటల్ డివైస్‌లను స్వాధీనం చేసుకున్నారు.

మరువలేని నేత ఆళ్ళ నాని

ఏలూరు, సెప్టెంబర్ 16 : అన్నివర్గాల ప్రజల పట్ల స్నేహభావం, గౌరవభావంతో మెలిగిన నాయకులు మాజీ మంత్రి ఆళ్ళ నాని ఆకస్మిక మృతి ఎంతో బాధాకరం అని పలువురు నివాళులు అర్పించారు. మంగళవారం విశాఖపట్నంలో గుండెపోటుతో మరణించిన నాని పార్థీవదేహాన్ని ఏలూరుకు తీసుకొచ్చారు. పలువురు ప్రముఖులతోపాటు వివిధ వర్గాలకు చెందిన నేతలు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నాని కుటుంబసభ్యులకు ప్రగాఢ సానిభతిని తెలియజేసారు.

యయాతి జీవితం తరతరాలకు పాఠం

సువిశాల భారతదేశాన్ని ఏలిన చంద్రవంశపు రాజ ప్రముఖుల్లో నహుషుని కుమారుడైన యయాతి ఒకరు. కౌరవ పాండవులు ఈ వంశానికి చెందినవారే. యయాతి గాథ భారత, భాగవతాలలో ప్రముఖంగా కనిపిస్తుంది. ఒకప్పుడు దానవుల గురువు శుక్రాచార్యుని కుమార్తె దేవయాని, అసుర రాజు వృషపర్వుని కుమార్తె శర్మిష్ఠల మధ్య చెలరేగిన చిన్న వివాదం తీవ్రరూపం దాల్చింది. దాంతో కినుక వహించిన శర్మిష్ఠ..దేవయానిని బావిలోకి తోసివేస్తుంది. అదే సమయంలో వేటకు వచ్చిన యయాతి దేవ యానిని రక్షిస్తాడు. అయితే తనకు జరిగిన అవమానాన్ని మరచిపోలేని దేవయాని,తండ్రి ద్వారా వృషపర్వునిపై ఒత్తిడి తెచ్చి శర్మిష్ఠను తన దాసిగా చేసుకుంటుంది.కాలాంతరంలో యయాతి ఆమెను పరిణయమాడటంతో, దేవయానితో బాటుగా ఆమె చెలికత్తె శర్మిష్ఠ కూడా యయాతి రాజ ప్రాసాదానికి చేరుకుంటుంది. కాలక్రమంలో యయాతికి, శర్మిష్ఠకు మధ్య అనురాగం ఏర్పడి, వారిద్దరికీ రహస్యంగా వివాహం జరుగుతుంది. ఈ విషయం తెలిసి తీవ్రంగా ఆగ్రహించిన శుక్రాచార్యుడు యయాతిని అకాల వృద్ధాప్యం పొందాలని శపిస్తాడు. అయితే, యయాతి కోరిక మేరకు, అతని కుమారులలో ఎవరైనా తండ్రి వృద్ధాప్యాన్ని స్వీకరిస్తే, యయాతి తిరిగి యౌవనాన్ని అనుభవించవచ్చని శుక్రాచార్యుడు శాపాంతరం అనుగ్రహిస్తాడు. యయాతి తన కుమారులను వారి యౌవనాన్ని తనకు ఇవ్వవలసిందిగా కోరుతాడు. చిన్న కుమారుడు పూరు తండ్రి కోరికను అంగీకరించి, తన యౌవనాన్ని తండ్రి వృద్ధాప్యంతో మార్పిడి చేసుకుంటాడు. యయాతికి యౌవనం తిరిగి లభిస్తుంది. రాజ్యం, సంపద, అధికారం అన్నీ సమకూరుతాయి. ఇంద్రియ సుఖాలను తనివితీరా అనుభవించడానికి ఇక ఎలాంటి అడ్డంకీ లేదు. వెయ్యేండ్ల సుదీర్ఘకాలం పాటు భోగభాగ్యాలను అనుభవిస్తాడు. అయితే, ఒకసారి అనుభవించిన సుఖం తృప్తిని ఇవ్వకపోగా, మరింత సుఖానుభూతి కోసం మనసు ఉవ్విళ్లూరుతుంది. సుదీర్ఘ కాలం తర్వాత.. భోగాలను అనుభవించడం వల్ల కోరికలు తీరవని, వాటిని మరింత అనుభవించాలనే తపన పెరుగుతుందనే మౌలిక సత్యాన్ని గ్రహిస్తాడు యయాతి.



ఆధ్యాత్మికం

శాంతిభద్రతల పరిరక్షణకు సమన్వయంతో పనిచేయాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నేర నియంత్రణలో విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు నగదు ప్రోత్సాహకాలు, అభినందనలు

గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్) : శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖలోని వివిధ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో తమకు అప్పగించిన విధులను నిబద్ధత, అంకితభావంతో నిర్వహిస్తూ ప్రతిభ కనబరిచిన సీసీఆర్‌బీ, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్, ఐటీ కోర్, సైబర్ క్రైమ్ విభాగాల అధికారులు, సిబ్బందికి ఆయన నగదు ప్రోత్సాహకాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, సైబర్ నేరాల అరికట్టడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం వంటి అంశాల్లో విశేష కృషి చేసిన అధికారులను అభినందించారు. విభాగాలు సమన్వయంతో పనిచేయడం ద్వారా నేరాలను మరింత సమర్థవంతంగా నియంత్రించడంతో పాటు, నేరాల దర్యాప్తులో వేగం, నాణ్యత పెరుగుతాయని తెలిపారు. సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయా విభాగాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ తమ విధుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని వెల్లడించారు. సైబర్ నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం, బాధితులకు సత్వర సహాయం అందించడం, నేరాలకు సంబంధించిన సమాచారాన్ని విశ్లేషించడం, నేరస్తులను గుర్తించడం వంటి అంశాల్లో అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసించారు. అలాగే నేర నియంత్రణ, అక్రమ కార్యకలాపాలపై నిఘా, నేరస్తుల కదలికలను గుర్తించడం, కేసుల దర్యాప్తునకు అవసరమైన సమాచారాన్ని సేకరించడం వంటి అంశాల్లో టాస్క్‌ఫోర్స్, సీసీఎస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేస్తున్న కృషిని అభినందించారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధత, క్రమశిక్షణ, సమయస్ఫూర్తితో నిర్వహించాలని సూచించారు. విధుల్లో ప్రతిభ కనబరిచే సిబ్బందిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ఇతర సిబ్బందిలో కూడా మరింత ఉత్సాహం, బాధ్యతాభావం పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావంతో విధులు నిర్వహిస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు మరింత కృషి చేయాలని కోరారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు 'ఆల్ఫోర్స్' విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందించిన ఆల్ఫోర్స్ అధినేత వి. నరేందర్ రెడ్డి

సుల్తానాబాద్, సెప్టెంబర్ 16(ది క్రైమ్ న్యూస్): రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఖోఖో పోటీలకు సుల్తానాబాద్ ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం సుల్తానాబాద్‌లోని ఆల్ఫోర్స్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో కేవలం చదువుకే పరిమితం కాకుండా, అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులు, శిక్షకులచే నిత్యం శిక్షణ ఇప్పిస్తుండడం వల్లే విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని కొనియాడారు. పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ఆల్ఫోర్స్ పాఠశాలకు చెందిన జి. సాయి కీర్తన, పి. హర్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన వివరించారు. హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారని, వీరు జాతీయ స్థాయికి కూడా ఎంపికై పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందేలా మండల రెవెన్యూ కార్యాలయాలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

భూ పునఃసర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : ప్రజలకు మెరుగైన సేవలు అందేలా మండల రెవెన్యూ కార్యాలయాల పనితీరు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. భూ పునఃసర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం కమాన్‌పూర్ తహసీల్దార్ కార్యాలయం, జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల, జూలపల్లి ఎంపీపీఎస్ పాఠశాల, జూలపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జరుగుతున్న పనితీరును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలి : కమాన్‌పూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మండల రెవెన్యూ కార్యాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. భూ పునఃసర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్‌లో భాగంగా జారీ చేసిన నోటీసులపై జరుగుతున్న విచారణ వివరాలను తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయాలి : జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, బోధన విధానాలను పరిశీలించారు. నిర్ణీత సమయంలోగా సిలబస్‌ను పూర్తి చేయాలని, ప్రతి విద్యార్థికి సబ్జెక్టులపై మంచి విషయ పరిజ్ఞానం కల్పించేలా బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉత్తమ బోధన–అభ్యసన సామగ్రి (టీ.ఎల్.ఎం.)ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. పదో తరగతి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి : పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక బోధన అందించాలని, ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలకు సమర్థంగా సన్నద్ధమయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలో మౌలిక నైపుణ్యాలు పెంపొందించాలి : జూలపల్లి ఎంపీపీఎస్ పాఠశాలను పరిశీలించి చిన్నారుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల్లో మౌలిక నైపుణ్యాల అభివృద్ధిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా చదవడం, రాయడం, ప్రాథమిక గణిత అంశాలను చేయగలిగే స్థాయికి చేరేలా బోధన అందించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ : జూలపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి చిన్నారుల హాజరు, ఆరోగ్యం, పోషకాహార పరిస్థితులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని ప్రతి చిన్నారిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, పిల్లలకు సంబంధించిన అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఎస్ఏఎం, ఎంఏఎం కేటగిరీల్లో ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. వారి ఆరోగ్యం, పోషక స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ప్రత్యేక సంరక్షణ అందించాలని సూచించారు. ఈ పర్యటనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

నేడు భారీ ర్యాలీతో ఫ్యూచర్ సిటీ కమిషనర్‌కు వినతిపత్రం.

విలీనం చేసేందుకు కేఎల్ఆర్ సానుకూలంగా ఉన్నందున కృతజ్ఞతలు.

ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ ఛైర్మన్ వత్తుల రఘుపతి.

మహేశ్వరం సెప్టెంబర్ 16. (ది క్రైమ్ న్యూస్) : మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని కోరుతూ నేడు (గురువారం) మహేశ్వరం నుండి ఫ్యూచర్ సిటీ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఫ్యూచర్ సిటీ జేఏసీ ఛైర్మన్ వత్తుల రఘుపతి పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మహేశ్వరం మండల కేంద్రానికి చేరుకుని, అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు ర్యాలీగా వెళ్లి ఫ్యూచర్ సిటీ కమిషనర్ శశాంక్‌కు (ఎఫ్‌సీడీఏ) వినతిపత్రం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఇటీవల తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన విషయాన్ని వత్తుల రఘుపతి గుర్తు చేశారు. గ్రామాల విలీనానికి కేఎల్ఆర్ సానుకూలంగా స్పందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు తీర్మానాలు ఇస్తారని ఎదురుచూశామని, వారు తీర్మానాలు ఇచ్చినా ఇవ్వకపోయినా మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేస్తామని కేఎల్ఆర్ ప్రకటించారని రఘుపతి తెలిపారు. ఈ నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ జేఏసీ ఇంతకుముందు ప్రకటించిన సెప్టెంబర్ 17న ఫ్యూచర్ సిటీ ముట్టడి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలన్న ప్రజల ఆకాంక్షకు కేఎల్ఆర్ సానుకూలంగా స్పందించినందుకు మహేశ్వరం మండల ఫ్యూచర్ సిటీ జేఏసీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. నేడు మహేశ్వరం మండల కేంద్రం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు ర్యాలీ నిర్వహించి, కేఎల్ఆర్ ఆధ్వర్యంలో ఫ్యూచర్ సిటీ కమిషనర్ శశాంక్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, రైతులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీ ఛైర్మన్ వత్తుల రఘుపతి పిలుపునిచ్చారు.

సెప్టెంబర్ 17ను తెలంగాణ విముక్తి దినోత్సవంగా నిర్వహించాలి

ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు పోలాడి రామారావు

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 16 (ది క్రైమ్ న్యూస్) ఓటు బ్యాంకు రాజకీయాలకు తలొగ్గి గత ప్రస్తుత ప్రభుత్వాల సెప్టెంబర్ 17 ను తెలంగాణ విముక్తి దినోత్సవంగా అధికారికంగా నిర్వహించడం లేదని ప్రజా సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడ రామారావు ఆరోపించారు. బుధవారం కరీంనగర్ లో ప్రజా సంఘాల నాయకుల తో సెప్టెంబర్ 17 న ఆదికారికంగా తెలంగాణ విముక్తి దినోత్సవం నిర్వాహించాలని డిమాండ్ చేస్తూ సమావేశం నిర్వహించిన అనంతరం మీడియా తో పోలాడి రామారావు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ఆడ బిడ్డలు రోకలి బండలుకారపు ముద్దల తో దైర్యంగా పోరాడి రజాకార్లను తరిమి కొట్టిన చరిత్ర మనదని అన్నారు. నిజాం సైన్యం, రజాకార్లు గ్రామాలపై పడి ప్రజల హిందువుల ఆస్తులను లూటీ చేస్తూ, జాతీయ జెండా ఎగురవేసిన వారిని నిర్దా క్షిణంగా కాల్చి చంపుతూ మహిళలను చిత్రహింసలకు గురి చేశారన్నారుసర్దార్ వల్లభాయ్ పటేల్ జోక్యం తో సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిందని చెప్పారు. ఓటు బ్యాంక్ మత రాజకీయాలకు స్వస్తి పలికి తెలంగాణ ప్రజల మనోభావాలకనుగుణంగా సెప్టెంబర్ 17 న తెలంగాణ విముక్తి దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో నాయకులు ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డివేముల సుదర్శన్ రెడ్డి ఎర్రబెల్లి సంపత్ రావునల్లా వెంకట్ రెడ్డికొత్తకొండ రవీందర్ రావు తీగల లక్ష్మణ్ రావు తదితరులు ఉన్నారు

సుల్తానాబాద్ పల్లె దవాఖానను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ

సుల్తానాబాద్, సెప్టెంబర్ 16 (ది క్రైమ్ న్యూస్): సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని ఏడవ వార్డులో ఏర్పడిన పల్లె దవాఖానను మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ స్థానిక వార్డు కౌన్సిలర్ వర ప్రదీప్ తో కలిసి బుధవారం నాడు సందర్శించి, పరిశీలించారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో ఈ దవాఖానను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ పల్లె దవాఖాన డాక్టర్ సింధుజ తో, అలాగే అక్కడి వైద్య సిబ్బందితో మాట్లాడారు. దవాఖానలో రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, చికిత్స కోసం అక్కడికి వచ్చిన స్థానిక ప్రజలతో ముచ్చటించి, వైద్య సేవలు ఎలా అందుతున్నాయనే విషయమై ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా దవాఖానకు వచ్చిన పలువురు కౌన్సిలర్లు బీపీ , షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్ , 15వ వార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల రవీందర్ , స్థానిక వైద్య సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ..

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల చైర్మన్ సబ్బు రాజకుమారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు విద్యలో నూతన ఒరవడులు తీసుకొస్తున్నదని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహార పథకం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మండలంలోని కొత్తపల్లి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు వారి వారి విద్యలో ప్రతిభను కనబరుస్తూ గ్రామనికి పాఠశాలకు మంచి పేరు తెస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజలు తమ పిల్లలని కార్పొరేట్ స్కూల్లో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలను చేర్పించాలని ఆయన సూచించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని వారి తల్లిదండ్రులు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, కార్పొరేట్ స్కూల్లో మాదిరిగానే ప్రభుత్వ స్కూల్లో కూడా ఆంగ్ల విద్యను బోధిస్తున్నారని తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు అధిక ఫీజులు వసూలు చేసే కార్పొరేట్ స్కూల్లో కాకుండా ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించాలని ఆయన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

టీబీ నిర్మూలనకు ఉచిత మొబైల్ ఎక్స్‌రే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి.

ధర్మపురి, సెప్టెంబర్ 16, (ది క్రైమ్ న్యూస్) : ధర్మపురి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో టీబీ నిర్మూలన అభియాన్‌లో భాగంగా టీబీ వ్యాధి నిర్ధారణ కోసం ఉచిత మొబైల్ ఎక్స్‌రే కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు ఉచిత టీబీ పరీక్షలు మరియు మొబైల్ ఎక్స్‌రే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీబీ బాధితులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంలో భాగంగా నెలకు1,000 వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గడిచిన నాలుగు నెలల్లో జగిత్యాల జిల్లాలో టీబీ బాధితుల ఖాతాల్లో సుమారు 45 లక్షలు ప్రభుత్వం జమ చేసినట్లు డి.ఎం.హెచ్.ఓ శ్రీనివాస్ రావ్ వెల్లడించారు. టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తించి, సరైన సమయంలో చికిత్స పొందడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆమె తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ అందిస్తున్న ఉచిత సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. గత వారం బస్తీ దవాఖానలో నిర్వహించిన మొబైల్ ఎక్స్‌రే కార్యక్రమాన్ని ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలోనూ నిర్వహించేందుకు సహకరించి, ప్రజలకు ఉచిత సేవలు అందించిన జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బందికి మున్సిపల్ శాఖ తరఫున చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, కౌన్సిలర్లు అయ్యోరి వేణుగోపాల్, ముదుసుల ప్రశాంత్, విరవేణి నాగలక్ష్మి, సంగి ఆనంద్, కొ ఆప్షన్ సుల్తానా, మున్సిపల్ శాఖ సిబ్బంది, డాక్టర్ వివేక్, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల సమస్య పరిష్కరించాలి

ఏఐటియుసి డిమాండ్

కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోనీ బాన్సువాడ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బాన్సువాడ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకులకు రావలసిన మూడు నెలల పెండింగ్ బిల్లులను వెంటనే ఇవ్వాలని, ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు అందించే అల్పాహారం మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు అప్పగించాలి అని ఆయన డిమాండ్ చేశారు. సెంట్రాలైజ్డ్ కిచెన్ విధానం పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యేవరకు దశల వారి ఉద్యమాలకు సిద్ధంగా కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర ఆశిష్ సాంగ్వాన్

నషా ముక్త్ భారత్ అభియాన్ సైబర్ సెక్యూరిటీపై వార్తలాప్ మీడియా పి ఐ బి వర్క్‌షాప్ జరిగింది

కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమైన కార్యక్రమాలు, ముఖ్యంగా సామాజిక సంక్షేమం, ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ ఆశిష్ సాంగ్వాన్, ఐఏఎస్ అన్నారు.కామారెడ్డిలో నిర్వహించిన 'వార్తలాప్' మీడియా వర్క్‌షాప్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాల సమాచారం, అవగాహనా సందేశాలను విస్తృత ప్రజానీకానికి చేరవేయడంలో సమర్థవంతమైన కమ్యూనికేషన్, మీడియా ఔట్‌రీచ్ ఎంతో ముఖ్యమని అన్నారు.ఈ వర్క్‌షాప్‌లో 'నషా ముక్త్ భారత్ అభియాన్', 'సైబర్ సెక్యూరిటీ' అనే రెండు ముఖ్యమైన అంశాలపై చర్చలు జరిగాయి.నషా ముక్త్ భారత్ అభియాన్ పై ఈగల్ ఫోర్స్ డీఎస్పీ సోమనాథం మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. యువత, కుటుంబాలు, సమాజంలోని వివిధ వర్గాలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషించగలదని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద్ రెడ్డి అన్నారు.రెండవ అంశమైన సైబర్ సెక్యూరిటీపై సీ–డాక్ సీనియర్ సైంటిస్ట్ శ్రీ జగదీష్ బాబు మాట్లాడుతూ, సైబర్ ముప్పులు, ఆన్‌లైన్ భద్రత, బాధ్యతాయుతమైన డిజిటల్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించేటప్పుడు సురక్షితమైన పద్ధతులను పాటించాలని సూచించారు.

ప్రారంభోపన్యాసంలో పీఐబీ జాయింట్ డైరెక్టర్ డా. మనస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ, టియర్–2, టియర్–3 నగరాల్లోని ప్రజలకు చేరువ కావడం, ముఖ్యమైన అంశాలపై ప్రజలను మీడియా ద్వారా చైతన్యపరచడం లక్ష్యంగా సమాచార ు ప్రసార మంత్రిత్వ శాఖ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, పీఐబీ మీడియా ు కమ్యూనికేషన్ ఆఫీసర్ శివచరణ్ రెడ్డి పాల్గొన్నారు.'వార్తలాప్' మీడియా వర్క్‌షాప్ లో మీడియా ప్రతినిధులు, సంబంధిత వర్గాలు పాల్గొని ప్రజా ప్రయోజనానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, అవగాహనా సందేశాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేసే అంశాలపై కూడా చర్చ జరిగింది.

సుల్తానాబాద్ ఐపీఎస్ విద్యార్థుల ఘనత: రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు

సుల్తానాబాద్, సెప్టెంబరు 16(ది క్రైమ్ న్యూస్) : సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు టేబుల్ టెన్నిస్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఇటీవల సుల్తానాబాద్‌లోని ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు మూడు పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ ప్రతిభ ఆధారంగా ముగ్గురు విద్యార్థులు సెప్టెంబరు 17న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలకు అర్హత సాధించారు. ఎన్. సహర్ష్: 15 సంవత్సరాల బాలుర విభాగంలో బంగారు పతకం సాధించాడు. పి. కౌశిక్: 13 సంవత్సరాల బాలుర విభాగంలో కాంస్య పతకం సాధించాడు. శ్రీతన్ దీక్షన్: 13 సంవత్సరాల బాలుర విభాగంలో కాంస్య పతకం సాధించాడు. విద్యార్థుల గొప్ప విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసి, వారి విజయానికి కారణమైన టేబుల్ టెన్నిస్ కోచ్ సత్యనారాయణను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్, ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, భవిష్యత్తులో కూడా విద్యార్థులను క్రీడల్లో మరింత ప్రోత్సహించేందుకు పాఠశాల తరపున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సతీష్, జ్యోతి , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గంజాయి డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కల్పించిన పోలీసులు

కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని ఎల్లారెడ్డి బస్టాండ్ ఆవరణలో గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలు సేవించ వద్దని మైనర్ డ్రైవింగ్ చేయవద్దని.సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెల్మెట్ ఉపయోగంపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ ఆదేశానుసారం. ఎల్లారెడ్డి డి.ఎస్.పి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930.మాదక ద్రవ్యాల నిర్మూలన టోల్ ఫ్రీ నం.1908 ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని. అత్యవసర సమయంలో డైల్ 112 కాల్ చేయాలని మహిళలకు రక్షణగా షి టీమ్ ఉంది.షి టీమ్ నం:8712686094. అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ ధరించాలని దొంగ తనాలపై తగు జాగ్రతలు తీసుకువాలని గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యక్రమం చేయనైనది పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్స్.రామంచ తిరుపతి.శేషరావు కానిస్టేబుల్స్.ప్రభాకర్. సాయిలు. మాటలుపాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈ కార్యక్రమంలో బ్లూ కోట్స్ పి సి డి.మహేందర్ గౌడ్ డబ్ల్యూ పిసి.రచన వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులు పాల్గొన్నారు.

ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బీఆర్ఎస్ పార్టీది

గిరిజనులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : తెలంగాణలో గిరిజనుల జనాభాకు అనుగుణంగా ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలంలోని గోపయ్యపల్లి గ్రామంలో లంబాడి తండలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల విద్య, ఉద్యోగ అవకాశాలను పెంచాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్ కల్పించిందని తెలిపారు.గిరిజనులకు విద్య, ఉద్యోగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించడంతో పాటు రాజకీయంగా కూడా తగిన ప్రాధాన్యత కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గోండులు, లంబాడీలు, నాయక్‌పోడులు తదితర గిరిజన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ ద్వారా ప్రయోజనం కల్పించాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.మార్కెట్ కమిటీ పాలకవర్గాల్లో గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించి, గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించే విధంగా కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.హైదరాబాద్‌లో సేవాలాల్ బంజారా భవన్, కొమురం భీం ఆదివాసీ భవన్ నిర్మాణం కూడా గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలిచాయని చెప్పారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో గిరిజన తండాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామని దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిందన్నారు. తండాలకు రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గురుకులాలు, వసతి గృహాల ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, భోజన సదుపాయాలు అందించామని అన్నారు. అయితే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇప్పటివరకు వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు. గిరిజన విద్యార్థులకు రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు ప్రోత్సాహకం అందిస్తామని, ప్రైవేట్ కంపెనీల్లో ఎస్టీలకు ప్రాధాన్యత కల్పిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.గిరిజన కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించి గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరారు. గిరిజన యువతకు విద్య, ఉద్యోగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించడంతో పాటు తండాల్లో మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాలని అన్నారు."గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం కేవలం ఒక ప్రభుత్వ నిర్ణయం కాదు.. గిరిజన యువత భవిష్యత్తుకు ఉపయోగపడే కీలకమైన అవకాశం. ఆ రిజర్వేషన్‌ను తీసుకువచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే" అని దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా గిరిజనులకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ సదయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ శంకర్ నాయక్, ముత్యాల రాజయ్య, బాపు, చంద్ర మొగిలి, ఉప సర్పంచ్ వేల్పుల హరీష్, మల్ రెడ్డి, రాకేష్,సంతోష్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్యే

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్16(ది క్రైమ్ న్యూస్): పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఉదయం ఆకలితో తరగతి గదులకు రాకుండా వారికి నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించి ఆకలిని తరిమి అక్షరానికి అండగా నిలవడమే స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు.కరీంనగర్ మార్కెట్‌యార్డులో తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఇంప్లిమెంటేషన్ పార్ట్‌నర్‌గా కలిసి సుమారు రూ.8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన భారీ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి ప్రారంభించారు. అనంతరం కిచెన్‌లో ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరికరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో విద్యార్థుల ఎదుగుదలకు భూములు, నిధులు వంటి ఆస్తులు ఉండేవని, ఇప్పుడు పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని అన్నారు. ఇటీవల జరిగిన సిప్ సర్వేలో ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలను పరిశీలించినప్పుడు ఉన్నత చదువులు చదివిన కుటుంబాలే మెరుగైన స్థాయిలో ఉన్నట్లు గుర్తించిన విషయాన్ని ప్రస్తావించారు. అందుకే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచుతున్నామని, ఇప్పుడు విద్యార్థులకు ఉదయమే నాణ్యమైన అల్పాహారం అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తల్లిదండ్రులు మద్దతు ఇవ్వాలని కోరారు.ఆకలితో ఉన్న పిల్లవాడు చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేడని మంత్రి అన్నారు. విద్యార్థులకు ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఏకాగ్రత, జ్ఞానాత్మక సామర్థ్యం, తరగతి గది భాగస్వామ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థుల హాజరు, సమయపాలన, విద్యా పనితీరు మెరుగుపడేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు, ముఖ్యంగా ఉదయమే ఉపాధి కోసం వెళ్లే తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం ఆర్థికంగా, సమయపరంగా ఉపశమనం కల్పిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు వంట, ఆహార నిర్వహణ బాధ్యతల నుంచి విముక్తి పొంది బోధనపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.కరీంనగర్‌లో సుమారు రూ.8 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సెంట్రలైజ్డ్ కిచెన్‌కు రోజుకు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే సామర్థ్యం ఉందని మంత్రి తెలిపారు. 17 మండలాల్లోని 669 ప్రభుత్వ పాఠశాలలు, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఈ బ్రేక్‌ఫాస్ట్ సేవలు అందుతాయని చెప్పారు. మొత్తం 49,025 మంది విద్యార్థులు ప్రతిరోజూ ప్రయోజనం పొందుతారని వివరించారు. కరీంనగర్, హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాల విద్యార్థులకు ఈ కిచెన్ ద్వారా అల్పాహారం అందుతుందని తెలిపారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, తరగతి గది భాగస్వామ్యం, సమయపాలన మెరుగుపడినట్లు, ఆలస్యంగా పాఠశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గినట్లు తెలిపారు. కోడంగల్‌లో అత్యుత్తమ ఫలితాలతో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాన్ని విస్తరిస్తున్నామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17,72,291 మంది విద్యార్థులకు ప్రయోజనం కల్పించేలా స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని విస్తరించే ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రి తెలిపారు. 23,106 ప్రభుత్వ పాఠశాలలను కార్యక్రమం పరిధిలోకి తీసుకురానున్నామని చెప్పారు. మళ్లీ ఫౌండేషన్‌తో కలిసి ఆ దిశగా ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో ఇందిరమ్మ క్యాంటీన్లను కూడా హరే కృష్ణ మూవ్‌మెంట్ నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి విజిలెన్స్ విచారణ పూర్తయిందని, కళాశాలలకు రావాల్సిన బకాయిలను విడుదల చేస్తున్నామని మంత్రి తెలిపారు.సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించి వారితో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. అనంతరం కిచెన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి వాటి పనితీరు, ఆహార తయారీ, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కౌంటియా దాస స్వామీజీ, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ మహమ్మారికి మరో గోవు బలి కామారెడ్డి జిల్లా ఎన్జీవోస్ కాలనీలో విషాదం

కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) : కామారెడ్డి పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో గత కొన్ని రోజులుగా ప్లాస్టిక్ వ్యర్థాలను తిని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఒక ఆవు మంగళవారం రోజున కన్నుమూసింది. ఈ విషాదకర సంఘటన స్థానిక ప్రజలను తీవ్రంగా కలచివేసింది.గోవు పరిస్థితిని గమనించిన కాలనీవాసులు వెంటనే'గో రక్షక్ సేన'లి సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న గో రక్షక్ సేన ప్రతినిధులు, స్థానికుల సహకారంతో మృతి చెందిన గోవుకు హిందూ సాంప్రదాయాల ప్రకారం అంతిమ సంస్కారాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు. గో రక్షక్ సేన సభ్యులు మాట్లాడుతూ --- పరిసరాల్లో బాధ్యతారాహిత్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను పారవేయడం వల్ల మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

హలో మేదరి చలో రవీంద్ర భారతి

రాష్ట్ర మేదర సంఘం ఉపాధ్యక్షుడు పుట్ట యాదగిరి పిలుపు.

క్రైమ్ న్యూస్ /హైదరాబాద్ : హైదరాబాద్: సెప్టెంబర్ 18న జరుపుకోనున్న ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా తొలిసారిగా వెదురు బొంగుల పండుగను రంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్రం మేదరి సంఘం ఉపాధ్యక్షుడు పుట్ట యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెదురు ఆధారంగా తరతరాలుగా జీవనం సాగిస్తున్న మేదరి సమాజం యొక్క కళ, వృత్తి, సంప్రదాయాలు మరియు జీవన విధానాన్ని సమాజానికి పరిచయం చేయడంతో పాటు, మేదరి బంధువుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్న నేపథ్యంలో ప్రతి జిల్లా నుండి మేదరి బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా హైదరాబాద్ జంట నగరాలు, హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాల్లో నివసిస్తున్న ప్రతి మేదరి బంధువు సెప్టెంబర్ 18న రవీంద్ర భారతి వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, మన ఐక్యతను చాటిచెప్పాలని కోరారు. మేదరి సమాజం ఐక్యంగా ముందుకు సాగితేనే మన వృత్తికి, మన హక్కులకు, మన భవిష్యత్ తరాలకు మరింత బలమైన పునాది ఏర్పడుతుందని నోముల సూర్యనారాయణ పేర్కొన్నారు. "వెదురు మన వృత్తి -- ఐక్యత మన బలం -- అభివృద్ధి మన లక్ష్యం" అనే నినాదంతో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

ఆరోగ్యమే మహిళలకు అసలైన ఆస్తి: ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో అవగాహన సదస్సు

సుల్తానాబాద్, సెప్టెంబర్ 16(ది క్రైమ్ న్యూస్) : మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని నేషనల్ హెల్త్ మిషన్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్, సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ హెల్త్ డిపార్ట్‌మెంట్ జిల్లా ఇన్‌చార్జి అనూష సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఇన్‌చార్జి అనూష మరియు టి. శిరీష మాట్లాడుతూ.. మహిళలు సమతుల్య ఆహారం తీసుకోవడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రతిరోజూ పరిశుభ్రత పాటించడం, పోషకాహారం తీసుకోవడం, శారీరక వ్యాయామం చేయడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను ముందే నివారించవచ్చని తెలిపారు. విద్యార్థినులు చిన్ననాటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలని నిపుణులు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఆరోగ్యంపై కూడా అవగాహన కలిగి ఉండటం ద్వారానే ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చన్నారు. మహిళల ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని, కాబట్టి మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, వైస్ ప్రిన్సిపాల్ సునీత మరియు విద్యార్థినులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పణిహారం రంగాచారికి ఘనంగా నివాళులర్పించాం

కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ

కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రం మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కామారెడ్డి పట్టణానికి చెందిన పణిహారం రంగాచారికి ఘనంగా నివాళులర్పించాం. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కామారెడ్డి ముద్దుబిడ్డ రంగాచారి కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 4000 మంది కమ్యునిస్టుయోదదులు అమరవీరులయ్యారని అలాగే లక్షలాది ఎకరాల భూమిని పంపిణీ చేసిన వెట్టి చాకిరినుండి విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదే అన్నారు . పణి హారం రంగాచారి కామారెడ్డి గూడెం వాసి అని, హై స్కూల్ చదువు తరువాత హైదరాబాద్ చేరుకున్న రంగాచారి కార్మిక సంఘాలల్లో పని చేస్తూ నిజాం నవాబుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాలలో పాల్గొ న్నాడు.మంచి చిత్రకారుడు రంగాచారిగారన్నారు.వి. నరసింహారెడ్డి రంగాచారి జీవితచరిత్ర రాసారు.రంగాచారి పేరుతో గ్రంథాలయం నిర్మించడానికీ పూను కొవాలన్నారు.తెలంగాణరాష్ట్రప్రభుత్వం రైతాంగ సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించడానికి సిద్ధం కాకపోవడం విచారకరమన్నారు.దున్నేవారికే భూమి అన్ని సాయుధ పోరాట ఆశయాన్ని సాధించే వరకు మడిమతిప్పని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కామారెడ్డి జిల్లా. కార్యదర్శి. ఎల్ దశరథ్ రాజిరెడ్డి రాజేశ్వర్ సిపిఐ జిల్లా కార్యదర్శి. జిల్లా నాయకులు లక్ష్మణ్ రాజిరెడ్డి శ్రీనివాస్ బైరమ్మ పద్మ రాజమణి లక్ష్మి మైపాల్ శ్రీనివాస్ దేవయ్య గౌతమ్ నర్సింలు బాబు రాజారాం జి రాజు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.

తాండ్ర అక్షిత రాణి ఘటనపై ఎంజెఎస్ డిమాండ్లు.

నిష్పక్షపాత విచారణ జరపాలి.

బాధిత కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.

ఒక ప్రభుత్వ ఉద్యోగం, కుటుంబానికి రక్షణ కల్పించాలి.

గోదావరిఖనిలో చోటుచేసుకున్న తాండ్ర అక్షిత రాణి ఘటనపై ఆమె స్వగ్రామమైన రేగడి మద్దికుంటలో ఎంజెఎస్ నాయకులు విచారణ చేపట్టారు. లైంగిక వేధింపులు తట్టుకోలేక అక్షిత రాణి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు, ఈ ఘటనకు రవి, నవీన్ కారణమని తమ దృష్టికి వచ్చినట్లు ఎంజెఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంజెఎస్ జిల్లా అధ్యక్షులు ఎదుళ్ల శంకరయ్య మహారాజ్ మాట్లాడుతూ.. ఘటనపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు దర్యాప్తులో రుజువైతే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, తక్షణమే ఒక ప్రభుత్వ ఉద్యోగం, రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా అందించడంతో పాటు కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అక్షిత రాణి కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఎంజెఎస్ అండగా ఉంటుందని, నిందితులకు శిక్ష పడే వరకు పోరాటం కొనసాగిస్తామని శంకరయ్య మహారాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ మహారాజ్, శంకరయ్య, మల్లయ్య, నగేష్, ఎంజెఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న గోడిషెల రాజేశ్వరికి మంత్రి శ్రీధర్ బాబు భరోసా

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రాజేశ్వరీ కి వైద్య సహాయం

- రెండు లక్షల యాభై వేలు ఎల్ఓసీ మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

రామగిరి, సెప్టెంబర్ 16(ది క్రైమ్ న్యూస్):–రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామానికి చెందిన గోడిషెల రాజేశ్వరీ కి తెలంగాణ రాష్ట్ర ఐటి ఉపరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ రెండు లక్షల యాభై వేలు ఎల్ఓసీ మంజూరు చేసి ఇప్పించారు రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామానికి చెందిన గోడిషెల రాజేశ్వరి గారికి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన (రెండు లక్షల యాభై వేలు ఎల్ఓసీ) నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంపిఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ వీరికి రెండు లక్షల యాభై వేల ఎల్ఓసీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.–చికిత్స కోసం రెండు లక్షల యాభై వేల ఎల్ఓసీ మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకి గోడిషెల రాజేశ్వరీ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ అంశాలకు ప్రాధాన్యత

ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దు

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు రూపకల్పన

క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల నిర్మాణ పనుల్లో వేగం పెంచండి

త్వరలో నూతన సబ్ స్టేషన్లు, నందిగామ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం

ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయండి

నియోజకవర్గస్థాయి ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం

సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్)పటాన్ చేరు, ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన తాగునీరు సరఫరా, నిరంతర విద్యుత్ పంపిణీ, పారిశుధ్యం, తదితర అంశాల్లో అలసత్వం వహించవద్దని, నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని ఆయా శాఖల ఉన్నత అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అమీన్ పూర్, పటాన్ చేరు బల్దియా డిప్యూటీ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్మన్లు, విద్యుత్, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్, క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల శాఖల అధికారులతో వివిధ అంశాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు నాణ్యమైన కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో అమీన్ పూర్, పటాన్ చేరు సర్కిళ్ల పరిధిలో మూడువందల నలభై ఐదు కోట్ల రూపాయలతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కిష్టారెడ్డిపేట, అమీన్ పూర్, తెల్లాపూర్లో నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రాథమిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు తరగతులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆధునిక వసతులు అత్యాధునిక సౌకర్యాలతో వీటిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా పవర్ ట్రాన్స్ఫార్మర్లు, నూతన సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. అక్టోబర్ మొదటి వారంలో పోచారం, లకడారం సబ్ స్టేషన్లు ప్రారంభించబోతున్నట్లు ఆయన తెలిపారు. నూతన కాలనీలలో పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థకు చేరుకున్న స్తంభాల స్థానంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని అవసరమైతే సొంత నిధులతో స్తంభాలు కొనుగోలు చేసి ఇస్తానని అధికారులకు తెలిపారు. అమీన్ పూర్, పటాన్ పూర్ సర్కిళ్ల లోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు టెండర్లు పూర్తయి శంకుస్థాపన చేసిన పనుల పురోగతిని తెలుసుకున్నారు. ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసినప్పుడే ప్రజల నమ్మకాన్ని పొందుతామని ప్రజాప్రతినిధులకు సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని అభివృద్ధిలో కలిసి పనిచేయాలని కోరారు. పటాన్ చేరు, గుమ్మడిదల మండలాల పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. పటాన్ చెరువు మండల లోని నందిగామ గ్రామంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు ప్రతి నెలకు ఒకసారి అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలపై సమావేశాలు నిర్వహిస్తూ సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని.. నిధుల కొరత ఉంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు. పటాన్ చేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

పథకాల పేర్లు ఆకాశంలో.. ప్రయోజనాలు పాతాళంలో!

కుట్టు మెషిన్లు ఇంటింటికి అంటూ.. ఊరికి రెండు మూడే !

రుణమాఫీ.. కొందరికే! ప్రచారం.. అందరికీ!

రైతు భరోసా.. పరిమితమే! పేరు మాత్రం భారీ!

పథకం చిన్నదైనా.. ప్రకటన మాత్రం భారీగా!

ది క్రైమ్ న్యూస్ ప్రత్యేక కథనం..

ప్రజా పాలనలో పథకాలు వస్తున్నాయా? లేక పథకాల పేర్లే వస్తున్నాయా? అన్న ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తోంది. ఒక గ్రామంలో ఇద్దరు, ముగ్గురు రైతులకు రుణమాఫీ జరిగిందనుకోండి.. వెంటనే "రుణమాఫీ చేశాం" అంటూ పెద్ద ప్రకటన. కొంతమంది రైతులకు రైతు భరోసా అందితే.. "రైతులందరికీ భరోసా" అన్న ప్రచారం. అసలు సినిమా ఇప్పుడు ఇందిరమ్మ కుట్టు మిషన్ దగ్గర మొదలైంది! ఈ నెల 30 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటన. పథకం పేరు వింటే ప్రతి ఇంటి మహిళ చేతిలో కుట్టు మిషన్ కనిపించినట్టే! కానీ గ్రామానికి వచ్చేది రెండు.. మహా అయితే మూడు మిషన్లు! అప్పుడు ప్రశ్న ఒక్కటే.. ఇంటింటికి అంటే ప్రతి ఇంటికా ? లేక ఇంటింటికి అనే పేరు పెట్టి.. కొందరి ఇంటికేనా? అన్న అనుమానం సహజంగానే కలుగుతున్నది. ఎందుకంటే రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1000 చొప్పున మాత్రమే ఇస్తారట. నియోజకవర్గంలో 1000 ఇండ్లు మాత్రమే ఉంటాయా? అంటూ సామాన్యులు సైతం నోరెళ్ళ పెడుతున్నారు. ప్రజలకు ఆశలు కలిగించేలా పథకాలకు భారీ పేర్లు పెట్టడం ఒక ఎత్తయితే.. ఆ పథకం ద్వారా వాస్తవంగా ఎంతమందికి లబ్ధి చేకూరుతుందో స్పష్టంగా చెప్పకపోవడం మరో ఎత్తు. కేటాయింపులు వేల కోట్లలో.. ప్రకటనలు లక్షల సంఖ్యలో.. లబ్ధిదారులు మాత్రం కొద్దిమందేనా? ప్రభుత్వం నిజంగా ఎంత ఖర్చు చేసిందన్నది ఎంత ముఖ్యమో.. ఎంతమందికి పూర్తి ప్రయోజనం అందిందన్నదీ అంతే ముఖ్యం. లబ్ధి పొందిన కొద్దిమందిని చూపిస్తూ "అందరికీ ఇచ్చాం" అనే ప్రచారం సాగితే.. మిగిలిన వారి పరిస్థితి ఏమిటి? పథకానికి పేరు పెట్టడం సులువు.. ప్రతి అర్హుడికి ప్రయోజనం అందించడం అసలు పరీక్ష! ప్రతి పథకాన్ని తూతూమంత్రంగా అమలు చేసి.. దాన్ని ఒక పెద్ద విజయంగా ప్రచారం చేసుకోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. ప్రజలకు కావాల్సింది భారీ ప్రకటనలు కాదు.. ఇంటింటా కనిపించే మార్పు. ఒక గ్రామంలో ఇద్దరికి కుట్టు మిషన్ ఇచ్చి.. "ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్" అంటే.. ఒక రైతుకు ప్రయోజనం చేకూర్చి.. "రైతులందరికీ భరోసా" అంటే.. ఇద్దరికి రుణమాఫీ చేసి.."అందరికీ రుణమాఫీ" అంటే..
ప్రజలు లెక్కలు అడగరా? పేర్లు--ప్రయోజనాల మధ్య తేడాను గమనించరా? పథకం పేరు ఎంత గొప్పగా ఉన్నా.. ఆ పథకం ప్రయోజనం అర్హులందరికీ చేరినప్పుడే ప్రజా పాలనకు అసలైన అర్థం! లేకపోతే.. పథకాల పేర్లు మాత్రం ఇంటింటికీ..ప్రయోజనాలు మాత్రం కొందరి ఇంటికే! అనే విమర్శలు వస్తూనే ఉంటాయి.

రఘువీరారెడ్డి మరణం తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘానికి తీరని లోటు

-ఘనంగా రఘువీరారెడ్డి వర్ధంతి

రామగిరి, సెప్టెంబర్ 16(ది క్రైమ్ న్యూస్):– టీబీజీకేఎస్ ఆర్.జి–త్రీ మాజీ ఉపాధ్యక్షుడు స్వర్గీయ ముద్దసాని రఘువీరారెడ్డి తొమ్మిదివ వర్ధంతి వేడుకలను సెంటినరీ కాలనీలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో ఆర్.జీ–త్రీ ఏపిఏ ఏరియా ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ ,పిట్ కమిటీ నాయకులు రఘువీరారెడ్డి చిత్రపటానికి పూలమాలను, పూలను అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.తొమ్మిది సంవత్సరాల క్రితం యూనియన్ ఎన్నికల సందర్భంగా హైదరాబాదులో నామినేషన్ వేసి తిరిగి వస్తున్న సందర్భంలో దురదృష్టవశాత్తు బస్సు యాక్సిడెంట్ జరిగి రఘువీరారెడ్డి దుర్మరణం చెందడం జరిగిందని ఉపాధ్యక్షులు సాంబయ్య వివరించారు. ఆయన మరణం తన కుటుంబానికే కాకుండా తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘానికి కూడా తీరని లోటుగా మారిందని వివరించారు. ఆ సమయంలో యూనియన్ నాయకులు టిఆర్ఎస్ పార్టీ సైతం ఆ కుటుంబానికి అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఇట్టి ఆక్సిడెంట్ లో మరికొంతమంది తీవ్రంగా గాయపడడం గుర్తు చేస్తూ విచారాన్ని వ్యక్తం చేస్తూ వారంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని వేడుకుందామన్నారు. రఘువీరారెడ్డి ఆశయ సాధనలో భాగంగా రానున్న ఎన్నికల్లో ఈ డివిజన్లో టీబీజీకేఎస్ ను గెలిపించే విధంగా అందరం కలిసికట్టుగా పనిచేయడంతో పాటు ఆయన పేరుతో నిర్మిస్తున్న నూతన కార్యాలయ భవనాన్ని పూర్తి చేసుకుందామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంత్ రావు, బ్రాంచి సెక్రటరీ గండి శ్రీనివాస్, ఓసీ–వన్ ఫిట్ సెక్రటరీ గేటుకు శ్రీనివాస్ ,ఓసీ–టు పిట్ సెక్రటరీ వేముల రవిశంకర్ , వర్క్ షాప్ ఫిట్ సెక్రెటరీ చిప్ప సురేష్, అడ్రియాల గని పిట్ సెక్రెటరీ వి వి గౌడ్, డివిజన్ కమిటీ నాయకులు పొన్నం సదయ్య , మాదాసి చంద్రయ్య,కుమ్మరికుంట వెంకటేశం , శాఖమూరివెంకటేశ్వర్లు, దద్దెడచంద్రశేఖర్, గాండ్ల సతీష్, దూల కంటి రాఘవరెడ్డి, శశి కుమార్ టీబీజీకేఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

రైతు సదస్సును విజయవంతం చేయండి

తెలంగాణ రైతు సమస్య సాధన సమితి అధ్యక్షులు ముడిమడుగుల మల్లారెడ్డి

రామగిరి,సెప్టెంబర్ 16(ది క్రైమ్ న్యూస్):–తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, సాగు సంక్షోభం, కౌలు రైతుల ఇబ్బందులపై చర్చించేశీదుకు తెలంగాణ రైతు సమస్య సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎం బి గార్డెన్లో రైతు సదస్సు నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు ముడిమడుగుల మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ సదస్సులో భూమి, సహజ వనరుల అభివృద్ధి, రైతుల జీవన హక్కులు తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.సదస్సుకు ప్రొఫెసర్ కోదండరాం, జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ లక్ష్మణ్, ప్రొఫెసర్ కాంచం, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకురాలు కనకాంబరి తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రజా, రైతు సంఘాల నాయకులు, మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, యువత పాల్గొననున్నారని చెప్పారు. రాష్ట్రంలోని రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని ముడిమడుగుల మల్లన్న కోరారు. సదస్సు నిర్వాహకులుగా కొండల్ కుమార్, టి.ఎస్. బయ్యన్న స్వామి వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికారులు

నల్లగొండ జిల్లా ప్రతినిధి। ది క్రైమ్ న్యూస్। సెప్టెంబర్ 16 హాలియా: గౌరవ నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షించారు. అనుముల మండల పరిధిలోని 14వ మైలు చెక్‌పోస్ట్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో పూర్ణచందర్, ఎంపీడీవో మజీద్, సీఐ రాఘవరావు, ఎస్సై సాయి ప్రశాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు. గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, ప్రజలు మరియు భక్తులు ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతంలో భద్రత, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు తదితర అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

ఆంధ్రప్రదేశ్

రీ సర్వే పనులను నిర్దేశించిన లక్ష్యాల మేర పూర్తిచేయాలి

- రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి

ఏలూరు, సెప్టెంబర్, 16 : ఏలూరు జిల్లాలో సెప్టెంబర్ నెలలో 13 వేల 154 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ లక్ష్యానికి గాను, 13 వేల 124 పుస్తకాలు పంపిణీ చేశామని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి కి చెప్పారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారం, రీ సర్వే, రెవిన్యూ సమస్యలు, పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం, తదితర అంశాలపై రాష్ట్ర సచివాలయం నుండి బుధవారం రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ అక్టోబర్ నెలకు గాను పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని, 22ఏ భూ సమస్యలపై అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా నిబంధనల ననుసరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే పనులను నిర్దేశించిన లక్ష్యాల మేర పూర్తిచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులపై ధరఖాస్తుదారుని కలిసి సమస్య తెలుసుకుని నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అభిషేక్ గౌడ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో జిల్లాలోని 32 గ్రామాలలో 13 వేల 154 పట్టాదార్ పాస్ పుస్తకాలకుగాను, 13 వేల 124 పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. ఏలూరు జిల్లాలో జూన్ 15వ తేదీ నుండి సెప్టెంబర్ , 15 వ తేదీ వరకు 22ఏ భూ సమస్యలపై 446 దరఖాస్తులు అందగా వాటిలో 210 దరఖాస్తులు పరిష్కరించామని, నిబంధనల మేరకు లేని 193 దరఖాస్తులను కారణాలు తెలియజేస్తూ తిరస్కరించామన్నారు. పెండింగ్ లో ఉన్న 63 దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో ధరఖాస్తుదారుని కలిసి సమస్య తెలుసుకుని నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, ప్రభృతులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రకు భారీ వర్ష సూచన

ఉత్తర అండమాన్ సముద్రంలో అల్పపీడనం!

ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా వైపుకు అల్పపీడనం

అమరావతి, సెప్టెంబర్ 16 : బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడేందుకు అనువైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శనివారం (సెప్టెంబర్ 19) సాయంత్రం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ అల్పపీడనం రాబోయే 3-4 రోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ క్రమంగా బలపడనుందని అధికారులు తెలిపారు. అనంతరం ఇది దక్షిణ ఒడిశా - ఉత్తరాంధ్ర తీరాల వైపు పయనించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీని కదలికలను నిరంతరం గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అల్పపీడనం ప్రభావంతో వచ్చే వారంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. వాతావరణ మార్పులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లే ముందు వాతావరణ హెచ్చరికలను తప్పనిసరిగా గమనించాలని అధికారులు కోరారు.

అధికార లాంఛనాలతో ఆళ్ల నాని అంత్యక్రియలు

అమరావతి, సెప్టెంబర్ 16 : మాజీ ఉప ముఖ్యమంత్రి, టీడీపీ నేత ఆళ్ల నాని నిన్న విశాఖలో గుండెపోటుతో హఠాన్మరణం చెందిన సంగతి తెలిసిందే. ఆయన అంత్యక్రియలకు సంబంధించి కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విదేశాల్లో ఉన్న ఆయన ఇద్దరు కుమారులు ఈ రాత్రికి స్వదేశానికి చేరుకోనుండటంతో, కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు రేపు ఏలూరు నగరంలో ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం, పోలీసులు ఏర్పాట్లను వేగవంతం చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న ఆళ్ల నాని, ఏలూరు నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వైసీపీ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా, వైద్యారోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన, 2024 ఎన్నికల అనంతర పరిణామాల్లో తెలుగుదేశం పార్టీలో చేరారు.

నేడు వారణాసికి సీఎం చంద్రబాబు

'సేవా సంకల్ప్ అభియాన్'కు హాజరు

అమరావతి, సెప్టెంబర్ 16 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం (సెప్టెంబర్ 17) వారణాసిలో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని కాశీలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా మోదీ అందించిన సేవలకు గుర్తుగా దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రధాని రాజకీయ జీవితంలో ముడిపడిన వారణాసి, ఆయన స్వస్థలం వాద్‌నగర్‌ను కలుపుతూ 'వారణాసి--వాద్‌నగర్ సేవా యాత్ర'ను చేపట్టారు. యువత, ప్రజాప్రతినిధులు, సేవా సంస్థల భాగస్వామ్యంతో జరిగే ఈ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని సేవా యాత్రను ఫ్లాగ్ ఆఫ్ చేస్తారు. దేశాభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యం, సేవా భావం, సామాజిక బాధ్యత వంటి అంశాల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఉదయం 7:30 గంటలకు విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 9:35 గంటలకు వారణాసి చేరుకుంటారు. ఉదయం 11:15 గంటలకు శ్రీ కాశీ విశ్వనాథుని దర్శించుకుంటారు. అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే సేవా యాత్ర ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం ముగిసిన తర్వాత మధ్యాహ్నం 3:10 గంటలకు వారణాసి నుంచి తిరుగుపయనమై సాయంత్రం 5:15 గంటలకు అమరావతికి చేరుకుంటారు.

వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రత్యేక పూజలు

సిబ్బందితో సహపంక్తి భోజనాలు

ఏలూరు, సెప్టెంబర్ 16 : వినాయక చవితి సందర్భంగా ఏలూరు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో వినాయక విగ్రహ ప్రతిష్ట, ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ, ఎస్‌ఐలు సుధాకర్, నాగబాబు, ఏలూరు రూరల్ ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు స్వయంగా సిబ్బందికి భోజనాలు వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. దీంతో పోలీస్ సిబ్బంది మధ్య సోదరభావం, ఐక్యత మరింత బలపడింది.

విద్యుత్ శాఖలో ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట

కారుణ్య నియామకాల ద్వారా 389 మందికి ఉద్యోగాలు

నేడు 25 మందికి ఏపీసీపీడీసీఎల్ లో ఉద్యోగ నియామకాలు

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్

విజయవాడ, సెప్టెంబర్ 16 : రాష్ట్రంలో విద్యుత్ శాఖ ఉద్యోగుల సంక్షేమం, యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్యుత్ రంగంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. స్థానిక గుణదలలోని ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ల్లో కారుణ్య నియామక ఉత్తర్వులు అందించే ప్రదాన కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. విద్యుత్ శాఖలో చేపడుతున్న వివిధ ఉద్యోగ, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కారుణ్య నియామకాల ద్వారా 389 మందికి ఉద్యోగాలు కారుణ్య నియామకాల కింద తాజాగా 25 మంది ఉద్యోగార్థులకు ఉద్యోగ నియామక పత్రాలను మంత్రి అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రాన్స్ కో, జెన్కో, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ సంస్థల్లో ఇప్పటివరకు మొత్తం 389 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. మరణించిన విద్యుత్ శాఖ ఉద్యోగుల కుటుంబాల్లో వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగి పిల్లలు చిన్న వయస్సులో ఉన్నా, అర్హత కలిగిన వయస్సుకు వచ్చిన వారు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన మరో 35 నుంచి 45 మందికి కటాఫ్ తేదీని నిర్ణయించి ప్రత్యేకంగా పరిగణించి వారికి ఉద్యోగాలు కల్పించేందుకు అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. 629 ఏఈ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించాం త్వరలో ఫలితాలు అందిస్తామని, విద్యుత్ శాఖలోని అన్ని విభాగాలను కలిపి 629 అసిస్టెంట్ ఇంజనీర్ (ఇఇ) పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించామని మంత్రి తెలిపారు. త్వరలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా నియామక ప్రక్రియను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు విద్యుత్ శాఖ ఉద్యోగులకు మూడు డిఏ లు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ఎలక్ట్రిసిటీ విభాగం పనిచేస్తోందన్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగులకు మెరుగైన శిక్షణ అందించేందుకు విశాఖపట్నంలో దాదాపు రూ. 30 కోట్ల వ్యయంతో ప్రత్యేక ట్రైనింగ్ సెంటర్‌ను నిర్మించామని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉద్యోగులకు నాణ్యమైన శిక్షణ అందించడమే దీని ఉద్దేశమన్నారు. గ్రీన్ ఎనర్జీకి ప్రోత్సాహం రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు సోలార్, విండ్ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తున్నా మని మంత్రి తెలిపారు. సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించే చర్యల్లో భాగంగా సుమారు 6 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ వర్గాల కుటుంబాలకు సూర్య ఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా సుమారు రూ. 10,000 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. విద్యుత్ శాఖలో ఉద్యోగ నియామకాలతో పాటు ఉద్యోగుల సంక్షేమం, శిక్షణ, పునరుత్పాదక ఇంధన ప్రోత్సాహం, గ్రామీణ విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి, డైరెక్టర్ టెక్నికల్ ఆపుల మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఎ హెచ్ ఆర్ టీవీఎస్ఎన్ మూర్తి, డైరెక్టర్ ఫైనాన్స్ ఎస్ వెంకటేశ్వర్లు, సీజీఎంలు, జీఎంలు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు

పోటీలకు సిద్ధం కావాలి

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపు

ఏలూరు, సెప్టెంబర్ 16 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ శ్రేణులు వివిధ స్థాయిల్లో పోటీలకు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం రామవరం మాజీ సర్పంచ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెట్ల ప్రసాద్ అధ్యక్షతన స్ఫూర్తి భవనంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అక్కినేని వనజ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామని చెప్పి నేటికీ అమలుకు నోచుకోలేదని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకి ఏడాదికి నాలుగు లక్షల చొప్పున ఐదు సంవత్సరాల కాలంలో 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పిన విధంగా గడిచిన రెండు సంవత్సరాల కాలంలో 8 లక్షల మందికి ఉపాధి కల్పించవలసి ఉన్నప్పటికీ నిరుద్యోగ యువతకి ఎవరికీ ఉపాధి కల్పించలేదని వనజ తెలియజేశారు. ఉపాధి కల్పించలేని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వ హామీ ఏమైందని వనజ ప్రభుత్వాన్ని విమర్శించారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు చొప్పున సహాయం అందిస్తామని చెప్పిన మాటలు నీటిమూటలైనవని ఆమె పేర్కొన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీలకు సంబంధించిన 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పెన్షన్ ఇస్తామని చెప్పిన హామీలో ఒక్క ఎస్టీలకు మాత్రమే అమలు చేస్తూ మిగిలిన వారిని ప్రభుత్వం మోసం చేసిందని ఆమె అన్నారు. ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని సిపిఐ కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగటం వలన పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందినట్లు ప్రజలకు తెలియజేయాలని సిపిఐ కార్యకర్తలకు ఆమె సూచించారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య గత సమావేశం నుండి నేటి సమావేశం వరకు జిల్లాలో పార్టీ నిర్వహించిన మరియు ప్రజా సంఘాలు నిర్వహించిన ముఖ్య కార్యక్రమాల రిపోర్టును ప్రవేశపెట్టారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కారం ధారయ్య, ఉప్పులూరి హేమ శంకర్, నిమ్మగడ్డ నరసింహ, బాడిస రాము, కొన్నే లక్ష్మయ్య, రెడ్డి శ్రీనివాస్ డాంగే, తొర్లపాటి బాబు, వర్మ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మళ్లీ అవే హామీలు ఇస్తున్నారు

స్థానిక సంస్థల ఎన్నికల కోసమే సంక్షేమ డ్రామా

వైసీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

అమరావతి, సెప్టెంబర్ 16 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలపై బూటకపు ప్రచారం చేస్తున్నారని వైసీపీ తీవ్రంగా విమర్శించింది. అన్ని రంగాల్లో విఫలమైన కూటమి ప్రభుత్వం, జగన్ ప్రవేశపెట్టిన పథకాలకు ఇప్పుడు ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించింది. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం పార్టీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల హామీలను విస్మరించి మహిళలు, రైతులు, యువత సహా అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేశారని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మళ్లీ అవే హామీలను వల్లె వేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బలహీన వర్గాలకు, మహిళలకు కొత్తగా పింఛన్లు మంజూరు చేయలేదని శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లు మంజూరు చేసిన తేదీ నుంచి కాకుండా, బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులు తమ పింఛన్ల దరఖాస్తుల ఆమోదం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. జగన్ హయాంలో వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పింఛన్లు అందేవని, చంద్రబాబు ఆ సమర్థవంతమైన వ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఏదో ఒక సాకు చూపి లబ్ధిదారుల సంఖ్యను తగ్గిస్తున్నారని, జగన్ హయాంలో దాదాపు 69 లక్షల మందికి పింఛన్లు అందగా, చంద్రబాబు ప్రభుత్వం సుమారు ఆరు లక్షల మందిని తొలగించిందని ఆరోపించారు. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి లేమిని స్పష్టం చేస్తోందన్నారు. అసైన్డ్ భూములపై చంద్రబాబు చేస్తున్న ప్రచారాన్ని శ్రీకాంత్ రెడ్డి తప్పుదోవ పట్టించే చర్యగా అభివర్ణించారు. పదేళ్లుగా వివాదాస్పద అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న వారికి పట్టా హక్కులు కల్పించే జీవోను జగన్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ భూములను ఫ్రీహోల్డ్ ఆస్తులుగా మార్చడం ఆ జీవో ఫలితమేనని, కానీ దీనిని తమ ఘనతగా చెప్పుకుంటూ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి 5 లక్షల ఇళ్లు కేటాయించామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పడంపై స్పందిస్తూ.. జగన్ ప్రభుత్వం మహిళల పేరు మీద పంపిణీ చేసిన 30 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలతో పోలిస్తే ఇది చాలా తక్కువని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

తిరుమలలో ఉచిత ఈవీ

బస్సుల సేవలు ప్రారంభం

ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, సెప్టెంబర్ 16 : తిరుమల క్షేత్రంలో పర్యావరణ పరిరక్షణతో పాటు భక్తులకు మరింత సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలను అందించేందుకు సిద్ధం చేసిన ఉచిత ఈవీ బస్సుల సేవలు బుధవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల శుభసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఉచిత ఎలక్ట్రిక్ బస్సులను తిరుమలలో ఘనంగా ప్రారంభించారు. పర్యావరణహిత రవాణా కోసం రిలయన్స్ సంస్థ 25 ఎలక్ట్రిక్ బస్సులను అందించగా, ఐయోటెక్ సంస్థ 7 బస్సులను టీటీడీకి ఉచితంగా అందజేసింది. బస్సులతో పాటుగా 'జియో-బీపీ' సహకారంతో ప్రత్యేక ఎలక్ట్రిక్ వాహన ఛార్జింగ్ స్టేషన్, ఇతర మౌలిక సదుపాయాలను రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసింది. గత జూన్ నెలలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ, తిరుమల కొండపై కాలుష్యాన్ని తగ్గించేందుకు టీటీడీకి రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా 25 ఈవీ బస్సులను విరాళంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు బస్సులు కొండపైకి చేరుకుని నేడు భక్తుల సేవలకు అందుబాటులోకి వచ్చాయి.

ఈనెల 17వ తేదీ నుండి 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం

ఏలూరు, సెప్టెంబర్, 16 : ఏలూరు జిల్లాలో ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్, 17వ తేదీ వరకు 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం కింద వివిధ కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లు చేశామని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ కు చెప్పారు. 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం నిర్వహణపై బుధవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. . ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాన్ని నెల రోజులపాటు ఒక సామాజిక ఉద్యమంగా నిర్వహించాలన్నారు. సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా ఇంటికే వచ్చే చెత్త సేకరణ వాహనానికి తడి, పొడి చెత్తలను వేరుచేసి అందించేలా అవగాహన కలిగించాలన్నారు. అపరిశుభ్రం కారణంగా వ్యాధుల వ్యాప్తి, అనారోగ్య పరిస్థితులపై ప్రజలను తెలియజేయాలన్నారు. ఏలూరు జిల్లా నుండి పాల్గొన్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ ఏలూరు జిల్లాలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమ నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను మంత్రికి తెలియజేసారు. జిల్లాలో ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్, 17వ తేదీ వరకు 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం ప్రతీ గ్రామం, పురపాలక సంఘాలలో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు ప్రభృతులు పాల్గొన్నారు.

మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్'

రేపు 'వారణాసి వాద్నగర్ సేవా యాత్ర'లో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

అమరావతి, సెప్టెంబర్ 16 : ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ ప్రస్థానాన్ని పురస్కరించుకుని వారణాసిలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొననున్నారు. ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ప్రజా జీవితంలో నరేంద్ర మోదీ చేసిన సేవలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కాశీ నగరంలో వారణాసి?వాద్నగర్ సేవా యాత్రను చేపట్టారు. ప్రధాని మోదీ ప్రజా జీవితంతో ప్రత్యేక అనుబంధం ఉన్న వారణాసి, వాద్నగర్‌ను అనుసంధానిస్తూ ఈ సేవా సంకల్ప్ అభియాన్ లో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. యువత, ప్రజా ప్రతినిధులు, సేవా ప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ సంకల్ప్ అభియాన్ చేపట్టారు. దేశ అభివృద్ధి ప్రయాణంలో ప్రజా భాగస్వామ్యం, సేవా భావం, సామాజిక బాధ్యత కీలకమనే సందేశాన్ని 'సేవా సంకల్ప్ అభియాన్' ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. ప్రతీ గ్రామం, ప్రతి కుటుంబం, ప్రతి యువత, ప్రతి మహిళ అభివృద్ధి ప్రక్రియలో భాగస్వాములు కావాలనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. సీఎం చంద్రబాబు వారణాసి పర్యటనముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ఉదయం 7.30 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరి 9.35 గంటలకు వారణాసి చేరుకుంటారు. ముందుగా 11.15 గంటలకు వారణాసిలోని శ్రీ కాశీ విశ్వనాథుడ్ని ముఖ్యమంత్రి దర్శించుకోనున్నారు. అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ చేరుకుని సేవా యాత్ర ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత మధ్యాహ్నం 3.10 గంటలకు వారణాసి నుంచి బయలుదేరి 5.15 గంటలకు తిరిగి అమరావతి చేరుకోనున్నారు.

నితిన్ సినిమాలో డేవిడ్‌వార్నర్

వార్నర్‌కు తెలుగు క్లాసులు చెప్పిన శ్రీలీల

ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు క్లాసులు తీసుకున్నారు నటులు నితిన్, శ్రీలీల. వీరిద్దరు జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మువీ మేకర్స్ నిర్మిస్తుంది. వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్, తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను ఇటీవల హైదారాబాద్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు క్రికెటర్ డేవిడ్ వార్నర్ ముఖ్య అతిథిగా వచ్చి సినిమా విజయవంతం కావాలని కోరుకోవడంతో పాటు తెలుగులో మాట్లాడి అందరిని అలరించారు. అయితే డేవిడ్ తెలుగులో మాట్లాడటానికి నితిన్, శ్రీలీల ఏ విధంగా సాయం చేశారో చూపిస్తూ.. ఒక ఫన్నీ వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. తెలుగు నేర్చుకుంటున్న డేవిడ్ వీడియోను మీరు చూసేయండి.



ఆ హీరోతో నటించడం ఎంతో అదృష్టం : మాళవిక

తమిళంలో అగ్ర హీరోల సరసన నటించి ప్రతిభావంతురాలైన నటిగా పేరు తెచ్చుకుంది మాళవిక మోహనన్. ఈ భామ తెలుగులో ప్రభాస్ సరసన 'రాజాసాబ్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటిం గ్ సందర్భంగా ప్రభాస్ మంచితనం, సహృదయతకు తాను ఫిదా అయిపోయానని, ముఖ్యంగా ఆయన ఇంటి నుంచి తీసుకొచ్చే ఫుడ్ అద్భుతమని గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్‌ను పొగడ్తల్లో ముంచెత్తిందీ భామ. తాజాగా మరోసారి ప్రభాస్ గురించి మాట్లాడింది. ప్రభాస్ వంటి గ్రేట్ పర్సన్‌తో నటించడం తన అదృష్టమని, తన కెరీర్‌లోనే మైలురాయిలా నిలిచే చిత్రమవుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. 'నిజంగా ఈ సినిమా ఛాన్స్ రావడం లక్కీగా ఫీలవుతున్నా. షూటింగ్ అంతా సరదాగా సాగిపోతున్నది. ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుంది? ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటా' అని ఆనందం వ్యక్తం చేసింది మాళవిక మోహనన్. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన 'రాజా సాబ్' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

ప్రభాస్ కార్ కలెక్షన్ చూస్తే మతిపోవాల్సిందే.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. ప్రస్తుతం రాజాసాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో డార్లింగ్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, టీజర్ ఆకట్టుకుంటున్నాయి. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ మూవీలో ప్రభాస్ సరికొత్త పాత్రలో కనిపిస్తుండడంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని తెగ వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. త్వరలోనే ఈ సినిమా అడియన్స్ ముందుకు రానుంది. అలాగే తన కొత్త ప్రాజెక్ట్స్ పై ఫోకస్ పెట్టాడు డార్లింగ్. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ప్రభాస్ లైఫ్ స్టైల్, కార్ కలెక్షన్, రెమ్యునరేషన్ గురించి సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. ప్రభాస్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.100 కోట్లకు పైగా పారితోషికం తీసుకుంటున్నాడు. నివేదికల ప్రకారం డార్లింగ్ ఆస్తి రూ.240 కోట్లకు పైగా ఉంటుందట. ఇక ఒక్కో బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌కు దాదాపు రూ.2 కోట్లు తీసుకుంటాడని సమాచారం. అంతేకాకుండా ప్రభాస్ వద్ద కార్ కలెక్షన్ చూస్తే దిమ్మతిరిగిపోద్ది. ప్రస్తుతం డార్లింగ్ వద్ద రోల్స్ రాయిస్ ఫాంటమ్ కారు ఉంది. ఈ కారు విలువ రూ.8 కోట్లు. ఇండస్ట్రీలో అక్షయ్ కుమార్, షారుఖ్ ఖాన్, అమితాబ్ బచ్చన్ వద్ద మాత్రమే ఈ కారు ఉందట. అలాగే డార్లింగ్ దగ్గర రూ.2.08 కోట్ల విలువైన జాగ్వార్ కారు సైతం ఉంది. అలాగే రూ.1 కోటి విలువైన రేంజ్ రోవర్ స్పోర్ట్స్ కారుతోపాటు.. డార్లింగ్ గ్యారేజీలో లాంబోర్గినీ అవెంటడోర్ రోడ్ స్టర్ కారు ఉంది. దీని విలువ రూ.6 కోట్లు ఉంటుంది. అలాగే రూ.68 లక్షల విలువైన %దీవీఔ శ%3 ఉన్నాయి. ప్రస్తుతం రాజాసాబ్ సినిమాతోపాటు డైరెక్టర్ హను రాఘవపూడి డైరెక్షన్ లో ఒక సినిమా.. సలార్ 2 చిత్రాల్లో నటిస్తున్నాడు డార్లింగ్.

పండండి మగబిడ్డకు జన్మనిచ్చిన అమీజాక్సన్

బాలీవుడ్ నటి అమీ జాక్సన్ మరోసారి తల్లైంది. పండండి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అమీ జాక్సన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. బాబుకు ఆస్కార్ అలెగ్జాండర్ వెస్ట్‌విక్ అని పేరు పెట్టినట్లు తెలిపింది. ఈ మేరకు భర్త, బిడ్డతో దిగిన ఫొటోను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు, అభిమానులు అమీ జాక్సన్ జంటకు కంగ్రాట్స్ చెబుతూ పోస్టులు పెడుతన్నారు. కాగా, అమీ జాక్సన్ సినిమాల్లోకి వచ్చే ముందు మోడల్‌గా రాణించింది. 2010లో తమిళంలో 'మద్రాస్‌పట్టణం' మూవీతో చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో ప్రతీక్ బబ్బర్ సరసన 'ఏక్ దీవానా థా'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. 2014లో తెలుగులో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటించిన 'ఎవడు' చిత్రంలో నటించింది. ఆ తర్వాత 2018లో సూపర్‌స్టార్ రజనీకాంత్ రోబో 2. చిత్రంతో మరింత గుర్తింపు తెచ్చుకుంది. అలాగే చియాన్ విక్రమ్ 'ఐ'మూవీలోనూ మెరిసింది. ప్రస్తుతం అమ్మడు తెలుగు సినిమాలకు దూరమైంది. గతేడాది ఆగస్టులో తన ప్రియుడు, హాలీవుడ్ నటుడు ఎడ్ విస్ట్‌విక్‌ను రెండో వివాహం చేసుకుంది. దక్షిణ ఇటలీలోని 16వ శతాబ్ధం నాటి కాస్టెల్లో రోకో కోటలో ఆమె ఎడ్ వెస్ట్‌విక్‌ను మనువాడింది. అమీజాక్సన్ గతంలో జార్జ్ పనయోట్టు అనే బిజినెస్‌మెన్‌తో ప్రయాణం నడిపి.. 2019లో ఎంగేజ్‌మెంట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత పెళ్లి కాకుండానే ఓ బిడ్డకు జన్మనించింది. వీరి ప్రేమ ఎక్కువ కాలం నిలువలేదు. చివరకు 2022లో పనయోట్టుతో తనబంధం ముగిసిందని ప్రకటించింది. అప్పటి నుంచి కుమారుడు ఆండ్రెస్‌తో ఒంటరిగానే ఉంటూ వచ్చింది. ఆ తర్వాత అమీ జాక్సన్ హాలీవుడ్ స్టార్ వెస్ట్‌విక్‌తో ప్రేమలో పడింది.



మత్తు కళ్లలో మతిపోగొడుతున్న శ్రీయరెడ్డి

శ్రియ రెడ్డి.. టెలివిజన్ ప్రెజెంటర్, వీడియో జాకీ గా చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ అమ్మడు ఎక్కవగా తమిళం, తెలుగు సినిమాల్లో నటించింది. అంతే కాదు మాజీ భారత టెస్ట్ క్రికెటర్ భరత్ రెడ్డి కుమార్తె ఆమె . శ్రియ తన నటనా జీవితాన్ని ప్రారంభించే వీడియో జాకీగా పనిచేసింది. ఈ బ్యూటీ 2002లో "సమురాయ్" అనే తమిళ చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగు, మలయాళ చిత్రాల్లో సుమారు డజను సినిమాల్లో నటించింది. "బ్లాక్" , "తిమిరు", "కంచివరం", "సలార్: పార్ట్ 1 సీజ్‌ఫైర్" లాంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక తెలుగులో ఈ భామ మొదటి చిత్రం "అప్పుడప్పుడు". ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆతర్వాత "బ్లాక్" చిత్రంలో మమ్ముట్టితో కలిసి నటించడం ద్వారా మలయాళంలో మంచి గుర్తింపు పొందింది. శ్రియ 2008లో నటుడు మరియు నిర్మాత విక్రమ్ కృష్ణను వివాహం చేసుకుంది. విక్రమ్ కృష్ణ ప్రముఖ నిర్మాత రెడ్డి కుమారుడు. అలాగే నటుడు విశాల్ కృష్ణ సోదరుడు. వివాహం తర్వాత ఆమె తన భర్తతో కలిసి సినిమా నిర్మాణంలోకి కూడా అడుగుపెట్టింది. ఇటీవల "సలార్" చిత్రంలో రాధా రామ పాత్రలో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆమె తదుపరి పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో కూడా కనిపించనుంది. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది

క్రేజీ ఫొటోలను షేర్ చేసిన షాలిని

షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. జబల్‌పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది. ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో షాలినికి విశేష గుర్తింపు లభించింది. తెలుగు మాట్లాడడం రానప్పటికీ, ఈ చిత్రంలో తన పాత్రకు ఆమె స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంది. అర్జున్ రెడ్డి తర్వాత షాలిని తెలుగులో మహానటి, 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం వంటి చిత్రాల్లో నటించింది. ఆమె తమిళ సినిమా 100% కాదల్ లో కూడా కనిపించింది. హిందీలో జయేష్‌భాయ్ జోర్దార్, మహారాజ్ చిత్రాలతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. మహారాజ్ చిత్రంలో ఆమె నటన, ముఖ్యంగా రొమాంటిక్ సన్నివేశాల్లో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే షాలిని. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



Printed, Published & Owned by Dr. JBL, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S), RNI NO. APTEL/2006/19056